News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్

తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :333 | ఖమ్మం | గురువారం జనవరి 16, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# బీఆర్ఎస్ కాదు.. బీ ఆర్ఎస్ఎస్

## తెలంగాణలో బీఆర్ఎస్ బీజేపీని ఫాలో అవుతోంది

ఆ పార్టీ మాకు నేర్పించాల్సిన అవసరమేం లేదు
చట్ట ప్రకారమే మా ప్రభుత్వం ముందుకెళ్తోంది
బీజేపీ జూటా మాటలు చెబుతున్న పార్టీ
స్వాతంత్ర్యం విషయంలో మోదీ
మోహన్ భాగవత్ వెంట ఉంటారా..? స్వాతంత్ర్య
సమరయోధుల పక్షానా ఉంటారో చెప్పాలె
ఢిల్లీలో మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఢిల్లీ: బీఆర్ఎస్ కాదని, అది బీఆర్ఎస్ఎస్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్ ప్రారంభోత్సవానంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జాతీయ స్థాయిలో బీజేపీ కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తే.. తెలంగాణలో బీఆర్ఎస్ అదే ఫాలో అవుతోందని విమర్శించారు. ఆ పార్టీ తమకు నేర్పించాల్సిన అవసరం లేదన్నారు. తమ ప్రభుత్వం చట్ట ప్రకారం ముందుకెళుతోందని చెప్పారు. తెలంగాణలో ఎక్కడ శాంతిభద్రతల సమస్య ఎదురైనా అక్కడ పోలీసులు ఉంటారని చెప్పారు.

వివరాలు 2లో..



# కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్



## హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోబోం

## ఫార్ములా–ఈ రేస్ కేసులో సుప్రీం కోర్టు

### మళ్లీ హైకోర్టుకు వెళ్లే అవకాశం ఇవ్వాలన్న కేటీఆర్ తరపు న్యాయవాది

పిటిషన్ విత్ డ్రా చేసుకున్నా చాన్స్ లేదన్న బెంచ్
ఇది కక్ష సాధింపుతో పెట్టిన కేసు
కేటీఆర్ తరపున సీనియర్ న్యాయవాది సుందరం వాదనలు
ఎఫ్ఐఆర్ చేసిన 24 గంటల్లో క్వాష్ పిటిషన్ వేశారు
గవర్నర్ పర్మిషన్ ఇచ్చారు.. దర్యాప్తు జరగాలి
రాష్ట్ర ప్రభుత్వం తరపున ముకుల్ రోహిత్గీ వాదనలు

వివరాలు 2లో..

ఫార్ములా ఈ కారు రేసు కేసులో తెలంగాణ పోలీసులు నమోదు చేసిన కేసులను కొట్టివేయాలంటూ.. బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే కేటీఆర్ దాఖలు చేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. విచారణ ప్రాథమిక దశలో ఉంది కనుక హైకోర్టు ఆదేశాల్లో జోక్యం చేసుకోమని జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం తేల్చి చెప్పింది.

# ఈ నెలాఖరులోపు నామినేటెడ్, కార్పొరేషన్ల చైర్మన్ల భర్తీ

## టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్



న్యూఢిల్లీ: పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్, కార్పొరేషన్ల చైర్మన్ పోస్టుల భర్తీపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక ప్రకటన చేశారు. జనవరి చివరిలోపు నామినేటెడ్, కార్పొరేషన్ల చైర్మన్ల భర్తీ చేస్తామని తెలిపారు. 2025, జనవరి 15వ తేదీన ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ

వివరాలు 2లో..

# నేతన్నలకు మద్దతివ్వండి

## ప్రజలకు లోకేశ్ విజ్ఞప్తి

### బ్రాహ్మణికి మంగళగిరి చీర కానుక



సంక్రాంతి సందర్భం గా తన సతీమణి బ్రాహ్మణికి మంగళగిరిలో నేసిన చేనేత చీరను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కానుక గా ఇచ్చారు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా ఆయన తెలిపారు. మంగళగిరి చేనేత కార్మికుల నైపుణ్యం అద్భుతమని కొనియాడారు.

వివరాలు 2లో..

# బలమైన వాదనలు వినిపించాలి



- నదీజలాల కేటాయింపులపై అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం సెక్షన్ 3ని పరిగణనలోకి తీసుకోవాలి
- సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- గోదావరి-బనకచర్లపై అభ్యంతరాలతో జల్‌శక్తి మంత్రి, ఏపీ సీఎంకు లేఖలు రాయాలని నిర్దేశం

నదీ జలాల కేటాయింపులపై అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం (ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ) సెక్షన్ 3 ముఖ్య అంశంగా ప్రధాన వాదనలు జరిగేలా ట్రైబ్యునల్‌లో గట్టిగా వాదనలు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సెక్షన్ 3 కింద వాదనలు వినాలని కేంద్రం తదుపరి టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీఓఆర్) జారీ చేయడంతో పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 వెనక్కు

వివరాలు 2లో..

# కోడి కత్తికి 'కట్టలు' తెగాయ్


- పందేల్లో చేతులు మారిన రూ.వేల కోట్లు
- ఉమ్మడి తూర్పులో రూ.1,500 కోట్లు,పశ్చిమలో రూ.750 కోట్ల పైమాటే
- జోరుగా గుండాట

ఉమ్మడి గోదావరి, కృష్ణా జిల్లాల్లో పందెం కోడి కత్తి ధాటికి నోట్ల కట్టలు తెగిపడ్డాయి. పండగ మూడు రోజులూ కోళ్లు కాదు.. రూ.కోట్లు గాల్లోకి ఎగిరాయి. కోడిపందేలకు తోడు కోత ముక్క, గుండాట వంటి జూదాలతో వందల కోట్ల రూపాయలు చేతులు మారాయి. రాత్రిపూట కూడా పందేలు నిర్వహించేలా ఫ్లడ్‌లైట్ల వెలుగులు, గెలుపోటములపై అనుమానాలు తలెత్తకుండా టీవీ రీప్లేలు, జనాన్ని నియంత్రించేందుకు బౌన్సర్ల బందోబస్తుతో బరులన్నీ కార్పొరేట్

వివరాలు 2లో..



# నేవీలోకి 2 యుద్ధ నౌకలు, ఒక జలాంతర్గామి



- ముంబైలో భారత నావికాదళ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని
- మూడు నౌకలను జాతికి అంకితం చేసిన మోదీ
- దేశ చరిత్రలో ఇదే ప్రప్రథమమని వెల్లడి.. నేవీ సిబ్బందికి అభినందనలు

వివరాలు 2లో..

# హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తులు

## జిల్లా జడ్జిల పేర్లను సిఫారసు చేసిన సుప్రీం కొలీజియం



తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా నలుగురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. జిల్లా జడ్జిల కోటాలో సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి రేణుక యారా, సిటీ సివిల్ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జి నందికొండ నర్సింగ్‌రావు,

వివరాలు 2లో..

# ఏపీ నుంచి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం..

## పంతంగి టోల్‌ప్లాజా వద్ద నిలిచిన వాహనాలు!

- సంక్రాంతికి పండుగకు వెళ్లి... హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం
- పంతంగి టోల్ ప్లాజాలోని 12 టోల్‌బూత్‌ల ద్వారా తెలంగాణ వైపు వాహనాలకు అనుమతి
- ఏపీలోని ఆర్టీసీ బస్టాండ్లలో కూడా రద్దీ

వివరాలు 2లో..



# మోహన్ బాబు యూనివర్శిటీ వద్ద ఉద్రిక్తత..

## కొట్టుకున్న మోహన్ బాబు, మనోజ్ బౌన్సర్లు



- యూనివర్శిటీ లోపలకు వెళ్లేందుకు మనోజ్ యత్నం
- అనుమతి లేదంటూ అడ్డుకున్న పోలీసులు
- తాత, నానమ్మ సమాధులు చూసేందుకు తనకు ఎవరి అనుమతి కావాలంటూ మనోజ్ ప్రశ్న
- ఆ తర్వాత మనోజ్ దంపతులను అనుమతించిన పోలీసులు
- సమాధులకు దండం పెట్టుకుని బయటు వచ్చిన మనోజ్

వివరాలు 2లో..

# చంద్రబాబు బెయిల్ రద్దుకు సుప్రీం నో

- స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అప్పటి వైకాపా ప్రభుత్వం వేసిన పిటిషన్ కొట్టివేత
- ఓ పాత్రికేయుడు దాఖలు చేసిన ఐఏ కూడా డిస్మిస్
- బెయిల్ కేసుల్లో జర్నలిస్టులకేం పని.. అని ప్రశ్నించిన ధర్మాసనం

వివరాలు 2లో..



# ఫార్ములా-ఈ కారు రేసు.. కేటీఆర్ పిటీషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు

- మొదటి పేజి తరువాయి

ఇప్పటికే ఈ కేసులో కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. తెలంగాణ హైకోర్టు సైతం విచారణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన క్రమంలో.. ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై 2025, జనవరి 15వ తేదీన విచారణ చేసిన సుప్రీంకోర్టు.. కేటీఆర్ దాఖలు చేసిన పిటీషన్‌ను కొట్టివేసింది. విచారణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫార్ములా ఈ కారు రేసు కేసులో విచారణ కొనసాగించాలని.. విచారణకు హాజరవ్వాల్సిందే అని సుప్రీంకోర్టు స్పష్టం చేయటంతో.. పిటీషన్‌ను విత్ డ్రా చేసుకున్నది కేటీఆర్ లీగల్ టీం. సుప్రీంకోర్టులో తనకు అనుకూలంగా తీర్పు వస్తుందని భావించిన కేటీఆర్ కు ఇది షాక్. సుప్రీంకోర్టు సైతం విచారణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో.. ఇక ఏసీబీ, ఈడీ విచారణలకు హాజరుకావాల్సిందే. వాళ్లు ఇచ్చిన నోటీసులకు స్పందించాల్సిందే. వాళ్లు పిలిచినప్పుడు వెళ్లాల్సిందే అనేది స్పష్టం అయిపోయింది.కేటీఆర్ పిటీషన్ పై సుప్రీంకోర్టులో గట్టిగానే వాదనలు జరిగాయి. కేటీఆర్ తరపున సీనియర్ లాయర్ సుందరం వాదనలు వినిపించారు. ఇది ప్రభుత్వం పెట్టిన కక్ష సాధింపు కేసు అని.. ప్రభుత్వం మారగానే కేసు పెట్టారని.. ఇది ప్రభుత్వ ప్రాజెక్టు అని.. దీనికి అవినీతి నిరోధక చట్టం వర్తించదు అంటూ కేటీఆర్ లాయర్ వాదించారు. ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. కేసు విచారణకు తెలంగాణ గవర్నర్ అనుమతి ఇచ్చారని.. దర్యాప్తు జరిగితేనే నిజానిజాలు బయటకు వస్తాయని కోర్టులో వాదనలు వినిపించారు. కేసు కొట్టివేయాలని 24 గంటల్లోనే పిటీషన్ వేసిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సైతం ప్రస్తావించారు ప్రభుత్వం తరపు లాయర్.

# కోడి కత్తికి ‘కట్టలు’ తెగాయ్

- మొదటి పేజి తరువాయి

స్థాయిని సంతరించుకున్నాయి. మద్యం పరవళ్లు, మాంసాహార విందులతో ప్రతి బరిలోనూ పండగే అన్నట్లు తయారైంది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పెద్దబరి, చిన్నబరి అనే తేడా లేకుండా పండగ మూడు రోజులూ పందేలు, జూదం జోరుగా సాగాయి. పెదఅమిరం, దేగాపురం, సీసలి, మహదేవపట్నం, అయిభీమవరం, కామవరపుకోట, కలిదిండి, దెందులూరు తదితర ప్రాంతాల్లో భారీ బరులను ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కోడిపందేలు, గుండాట, ఇతర జూద క్రీడల్లో సుమారు రూ.700 కోట్లపైనే చేతులు మారినట్లు నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. యువతులు జూద క్రీడల్లో పాల్గొనడం, పలువురు కూరగాయల సంచుల్లో నోట్ల కట్టలు తీసుకురావడం కనిపించింది.

### మురమళ్ల బరిలో భారీ పందేలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మూడు రోజులపాటు రేయింబవళ్లు తేడా లేకుండా బరిలో కోళ్లు కత్తులు కట్టుకుని నోట్ల కట్టలు తెంచేశాయి. గుండాట, ఇతర జూదక్రీడలు, మద్యం వ్యాపారం అన్నీ కలిపి మూడు రోజుల్లో సుమారు రూ.1500 కోట్ల లావాదేవీలు జరిగినట్లు అంచనా. డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మురమళ్ల బరిలో 75 పందేలు నిర్వహించారు. తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ జిల్లాల పరిధిలోని ప్రతి మండలంలో సగటున 10 బరులు ఏర్పాటు చేశారు. కరప, గురజనాపల్లి, గోపాలపురం, కడియం, మండపేట, పిఠాపురం, అమలాపురం, రాజోలు, పి.గన్నవరం, ఆత్రేయపురం, కొత్తపేట, గోకవరం తదితర అన్ని మండలాల్లోనూ జూదక్రీడలు నిర్వహించారు.

### రామవరప్పాడు బరిలో హెూరాహెూరీగా తలపడుతున్న పందెం కోళ్లు

### బాపట్ల జిల్లాలో..

తూర్పుపాలెం (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం తూర్పుపాలెం వద్ద సంక్రాంతి సంబరాల పేరుతో నిర్వహించిన కోడిపందేల బరి వద్ద పందేలతో పాటు పేకాట, మట్కా, గుండాట ఇతర జూద క్రీడలు నిర్వహించారు. దాదాపు రూ.7 కోట్ల వరకు చేతులు మారినట్లు అంచనా. సంక్రాంతి రోజు మంత్రి సత్యప్రసాద్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, మాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణ, సినీ నిర్మాత నాగవంశీ తదితరులు కోడి పందేలను తిలకించారు.

మురమళ్లలో పందేలను ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు దగ్గరుండి పర్యవేక్షించారు. అమలాపురం, కాకినాడ ఎంపీలు హరీష్ మాథుర్, ఉదయ్ శ్రీనివాస్ హాజరయ్యారు.

పెరవలి మండలం ఖండవల్లిలో గుండాటలో నష్టపోయానని ఓ యువకుడు శరీరంపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకోవడంతో తణుకు ఆసుపత్రికి తరలించారు.

కైకలూరు మండలం భుజబలపట్నంలో నిర్వహించిన బరిలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ మహేశ్ యాదవ్, ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ పందేలను తిలకించారు.

### జేబులు ఖాళీ చేసిన వినోదం

ఉమ్మడి కృష్ణా జిల్లాలో కోడిపందేల మాటున పెద్ద ఎత్తున కోతముక్క, ఇతర జూదాలు నిర్వహించారు. రాత్రివేళ జూదరులను ఆకర్షించేందుకు ఛీర్‌గర్ల్స్‌ను ఏర్పాటు చేశారు. సూరంపల్లిలో మహిళలే కోతముక్క నిర్వహించారు. పాఠశాల మైదానాల్లోనూ జూదక్రీడలు నిర్వహించారు. పెనుగంచిప్రోలులోని మామిడితోట వద్ద క్యాసినో తరహాలో జూదమాడించారు. కొందరు శిబిరాల వద్ద ఉంచిన కార్ల అద్దాలు పగలగొట్టి రూ.లక్షలు దోచేశారు. నిర్వాహకులు రూ.7లక్షల మోసానికి పాల్పడ్డారని రామవరప్పాడు బరి వద్ద తెలంగాణకు చెందిన ఓ అధికారి వాపోయారు.

తెలంగాణకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి భీమవరం మండలం దేగాపురంలో మూడు రోజులు కోడిపందేలు ఆడి, రూ.50 లక్షలు పోగొట్టుకున్నారు. కారు తాకట్టుపెట్టి రూ.25 వేలు పందెం కాసి, రూ.50 వేలు గెలుపొందారు. వచ్చిన సొమ్ముతో కారు విడిపించుకుని తిరుగు ప్రయాణమయ్యారు.

చెన్నైలో స్థిరపడ్డ ఓ వ్యాపారవేత్త దేగాపురంలో ఐదు పందేల్లో మొత్తం రూ.50 లక్షలు పోగొట్టుకున్నారు. తర్వాత జూదం, గుండాటల్లో రూ.5 లక్షల వరకు గెలుపొందారు. వచ్చిన దాంట్లో కొంత దేవుని హుండీలో వేసి తిరుగు ప్రయాణమయ్యారు.

### రూ.1.25 కోట్ల పందెం

తాడేపల్లిగూడెం పట్టణంలోని పైబోయిన వెంకట్రామయ్య బరి వద్ద బుధవారం రూ.1.25 కోట్ల పందెం జరిగింది. గుడివాడ ప్రభాకర్, రంగాపురం రత్తయ్య బృందాల కోడిపుంజుల మధ్య జరిగిన పోటీలో ప్రభాకర్ పుంజు గెలిచింది. ఇదే బరి వద్ద వచ్చినవారిని నియంత్రించేందుకు లేడీ బౌన్సర్లను ఏర్పాటు చేశారు.

# చంద్రబాబు బెయిల్ రద్దుకు సుప్రీం నో

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. గత వైకాపా ప్రభుత్వం ఆయనపై నమోదు చేసిన ఈ కేసులో పూర్తిస్థాయి బెయిల్ ఇస్తూ 2023 నవంబర్ 20న ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ అప్పటి ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. ప్రతివాదికి బెయిల్ మంజూరై ఇప్పటికే ఏడాదికి పైగా అయినందున హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఈ మేరకు జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న బాలచంద్రవారాలేలతో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే అంశంపై స్వర్ణాంధ్ర తెలుగు పత్రిక సంపాదకుడు కోటి బాలగంగాధర్ తిలక్ దాఖలు చేసిన వ్యాజ్యకాలీన దరఖాస్తు (ఐఏ)ను డిస్మిస్ చేసింది. విచారణ ప్రారంభమైన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు ప్రారంభించారు. 2023 నవంబర్‌లో ఇచ్చిన బెయిల్ రద్దు కోరుతూ ఇదివరకు పిటిషన్ దాఖలు చేశామని, అయితే ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలైందని చెప్పారు. ఇందులో విచారణకు ఇంకా ఏదైనా మిగిలి ఉంటుందని తాము భావించడం లేదన్నారు. ఈ కేసులో ఏం జరిగిందో సరిచూసుకోవడానికి తాము అధికారులను కూడా ఇక్కడికి పిలిపించినట్లు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. జస్టిస్ బేలా త్రివేది జోక్యం చేసుకుంటూ ‘అలాగైతే మీరు పిటిషన్ ఉపసంహరించుకోండి’ అని సూచించారు. ‘మేం ఉపసంహరించుకోలేం. మీరే తిరస్కరించండి’ అని రోహత్గీ విజ్ఞప్తి చేశారు.

### బెయిల్ కేసుల్లో బయటివారి జోక్యమేంటి?

బాలగంగాధర్ తిలక్ తరఫున సీనియర్ న్యాయవాది హరీన్ రావల్ జోక్యం చేసుకుంటూ తాము ఈ కేసులో దాఖలు చేసిన ఐఏని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. దాన్ని జస్టిస్ త్రివేది తిరస్కరించారు. ‘మీరు ఐఏ దాఖలు చేయడానికి వీల్లేదు. అలా చేయడానికి మీరెవరు?’ అని నిలదీశారు. పిటిషనర్ పాత్రికేయుడని ఆయన తరఫు న్యాయవాది పేర్కొనగా ‘బెయిల్ కేసుల్లో జోక్యం చేసుకొనే హక్కు జర్నలిస్టుకు ఎంత మాత్రం లేదు’ అని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ప్రతివాది అధికారం చేపట్టిన తర్వాత దాన్ని ఎలా దుర్వినియోగం చేస్తున్నారన్న విషయాన్ని కోర్టు దృష్టికి తేవడానికే ఈ పిటిషన్ దాఖలు చేశామని, ఇప్పటికే హైకోర్టులో పిల్ వేశామని, అందులో నోటీసులు కూడా జారీ అయ్యాయని హరీన్ రావల్ పేర్కొన్నారు. జస్టిస్ బేలా త్రివేది స్పందిస్తూ ‘మీరు అక్కడికే వెళ్లి చూసుకోండి. దాని గురించి మేమేమీ వ్యాఖ్యానించడం లేదు’ అని పేర్కొన్నారు. అయినా హరీన్ వాదనలు కొనసాగించడానికి ప్రయత్నించగా జస్టిస్ త్రివేది ఆగ్రహం వ్యక్తం చేశారు. బెయిల్ కేసులో బయటివారు జోక్యం చేసుకోవడానికి అనుమతించబోమంటూ స్పష్టం చేశారు. ఈ కేసులో ట్రయల్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలైనా సాంకేతిక కారణాల వల్ల దాన్ని న్యాయస్థానం వెనక్కి పంపిందన్న రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదనలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు జస్టిస్ బేలా ఎం.త్రివేది ప్రకటించారు. ఈ కేసులో ప్రతివాదికి బెయిల్ మంజూరై ఇప్పటికే ఏడాది దాటిపోయినందున రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్‌పీని డిస్మిస్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఒకవేళ ప్రతివాది దర్యాప్తు, విచారణకు సహకరించకుంటే తగిన ప్రొసీడింగ్స్ చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వానికి స్వేచ్ఛ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కేసులో చంద్రబాబు తరఫున న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, గుంటూరు ప్రభాకర్ హాజరయ్యారు.

# బలమైన వాదనలు వినిపించాలి

- మొదటి పేజి తరువాయి

వెళ్లిపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టుల వారీగా కేటాయింపుల అంశంపై మొదట ప్రధాన వాదనలు జరగాలని ఆంధ్రప్రదేశ్ కోరుతుండగా, అంతర్ రాష్ట్ర జల వివాద చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం కేంద్రం జారీ చేసిన తదుపరి టీఓఆర్ కూడా కలిపి ఒకే అంశంగా వినాలని తెలంగాణ కోరుతోంది. దీనిపై గురువారం నుంచి రెండు రోజుల పాటు బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ ఇరు రాష్ట్రాల వాదనలు విననున్న నేపథ్యంలో బుధవారం దిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సమావేశం నిర్వహించారు. నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ముఖ్యమంత్రి కార్యాలయం ముఖ్యకార్యదర్శి శేషాద్రి, అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, నీటిపారుదలశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఓ అండ్ ఎం) విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం (ఏపీఆర్‌ఏ)-2014లోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు చేపట్టాల్సి ఉంటుందని.. ఏపీఆర్‌ఏ ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌన్సిల్ సెక్షన్ 3 ఆధారంగా రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు చేపట్టాలని సూచించిందని సీఎం తెలిపారు. కేంద్రం జారీచేసిన తదుపరి టీఓఆర్‌పై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా.. స్టే ఇవ్వని విషయాన్ని సీఎం గుర్తుచేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేప్టటడంపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, శాఖ కార్యదర్శితో పాటు గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు (జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ) తెలంగాణ తరఫున అభ్యంతరాలు తెలుపుతూ లేఖలు రాయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా ఏ నదిపైనైనా ప్రాజెక్టు నిర్మించాలంటే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీలతో పాటు పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలనే విషయాన్ని లేఖల్లో ప్రస్తావించాలని సీఎం సూచించారు.

### పోలవరం ముంపుపై అధ్యయనం నిర్దేశిత సమయంలో పూర్తిచేయాలి

పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలం ముంపు విషయంపై హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనాన్ని.. నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలని సీఎం ఆదేశించారు. సమ్మక్క బ్యారేజీ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు అనుమతులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలలో చిన్ననీటి వనరులపై సీడబ్ల్యూసీ అడిగిన సమాచారాన్ని వారు అడిగిన ఫార్మాట్‌లో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ట్రైబ్యునల్ ఎదుట వాదనలపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.. బుధవారం ఉదయం అధికారులు, న్యాయవాదులతో సమీక్ష నిర్వహించారు. ట్రైబ్యునల్‌లో తెలంగాణ తరఫు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తులు

- మొదటి పేజి తరువాయి

హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఇ.తిరుమలాదేవి, హైకోర్టు రిజిస్ట్రార్ (పరిపాలన) బి.ఆర్.మధుసూదన్‌రావులను తెలంగాణ హైకోర్టు న్యాయ మూర్తులుగా సుప్రీంకోర్టు కొలీజియం ఈ నెల 11న సిఫారసు చేసింది.

### రేణుక యారా

హైదరాబాద్‌లో ఐలయ్య, నాగమణి దంపతులకు 1973 జూన్ 14న రేణుక యారా జన్మించారు. బషీర్‌బాగ్‌లోని పీజీ కాలేజీ ఆఫ్ లాలో 1998లో ఎల్ఎల్‌బీ, అమెరికా ఫిలడెల్ఫియా యూనివర్సిటీలో ఎల్ఎల్ఎం పూర్తిచేశారు. 1998లో రాష్ట్ర బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదై సిటీ సివిల్ కోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించారు. 2012 డిసెంబరులో జిల్లా జడ్జిగా ఎంపికై వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి జిల్లాల్లో పనిచేశారు. వ్యాట్ ట్రిబ్యునల్ జ్యుడిషియల్ మెంబరుగానూ పనిచేశారు. కొంతకాలం రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్నారు.

### నందికొండ నర్సింగ్‌రావు

హైదరాబాద్‌కు చెందిన నందికొండ పెంటయ్య, మణెమ్మ దంపతులకు 1969 మే 3న జన్మించారు. పీఎంఆర్ లా కాలేజీలో 1995లో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే సంవత్సరం రాష్ట్ర బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేయించుకున్నారు. 2012లో నేరుగా జిల్లా జడ్జిగా ఎంపికై విశాఖపట్నం అదనపు జిల్లా జడ్జిగా బాధ్యతలు స్వీకరించారు. తర్వాత జ్యుడిషియల్ అకాడమీ, గుంటూరు, వరంగల్, ఎల్బీనగర్, సైబరాబాద్ ఎంఎస్‌జేగా, న్యాయశాఖ కార్యదర్శిగా, హైకోర్టు జ్యుడిషియల్, ఇన్‌ఫ్రా రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా పనిచేస్తున్నారు.

### ఇ.తిరుమలాదేవి

సంగారెడ్డికి చెందిన తిరుమలాదేవి 1964 జూన్ 2న జన్మించారు. హైదరాబాద్‌లో పాఠశాల విద్య పూర్తి చేశారు. న్యాయవాద వృత్తిలో హైకోర్టు, జిల్లా కోర్టుల్లో ప్రాక్టీస్ చేశారు. 2012లో జిల్లా జడ్జిగా ఎంపికై నిజామాబాద్, ఖమ్మం, వరంగల్‌లో పనిచేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జిగా, హైకోర్టు రిజిస్ట్రార్‌గా, రాష్ట్ర జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌గా, విజిలెన్స్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

### బి.ఆర్.మధుసూదన్‌రావు

కాజీపేటలో బి.ఎల్లయ్య, అనసూయ దంపతులకు 1969 మే 25న జన్మించారు. రైల్వే హైస్కూలులో పాఠశాల విద్య పూర్తి చేశారు. ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కాకతీయ యూనివర్సిటీలో పూర్తిచేశారు. 1998-99లో న్యాయవాదిగా బార్ కౌన్సిల్‌లో నమోదయ్యారు. 2012 డిసెంబరులో జిల్లా జడ్జిగా ఎంపికై నెల్లూరు, చిత్తూరు, మేడ్చల్-మల్కాజిగిరి కోర్టుల్లో పనిచేశారు. సీబీఐ కోర్టు ప్రధాన జడ్జిగా, వ్యాట్ జ్యుడిషియల్ సభ్యులుగా, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీగా పనిచేశారు. ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రార్ (పరిపాలన)గా విధులు నిర్వహిస్తున్నారు.

# మోహన్ బాబు యూనివర్శిటీ వద్ద ఉద్రిక్తత..

ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబు ఫ్యామిలీ రచ్చ రోజు రోజుకూ ముదురుతోంది. మరోసారి యూనివ ర్శిటీ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. యూనివర్శిటీ వద్దకు వెళ్లేందుకు మంచు మనోజ్ యత్నించగా ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. తన తాత, నానమ్మ సమా ధులను చూసేందుకు తనకు ఎవరి అనుమతి కావాలంటూ మనోజ్ ప్రశ్నించారు. కోర్టు ఆర్డర్ నేపథ్యంలో యూనివర్శిటీ లోపలకు అనుమతి లేదని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో మోహన్ బాబు బౌన్సర్లతో మనోజ్ బౌన్సర్లు గొడవపడ్డారు. ఇరు వర్గాల బౌన్సర్లు ఒకరినొకరు కొట్టుకున్నారు. రాళ్లు రువ్వుకున్నారు. పరిస్థితి అదుపుతప్పడంతో పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. తనకు గొడవ చేసే ఉద్దేశం లేదని... అనవసరంగా ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని మనోజ్ ప్రశ్నించారు. లోపలకు పంపిస్తే సమాధులకు దండం పెట్టుకుని వచ్చేస్తానని చెప్పారు. ఉద్రిక్తతల మధ్యే పోలీసులు మనోజ్ ను, ఆయన భార్య మౌనికను లోపలకు పంపించారు. సమాధులకు దండం పెట్టుకున్న మనోజ్ దంపతులు యూనివర్శిటీ నుంచి బయటకు వచ్చేశారు.

# ఏపీ నుంచి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం.. పంతంగి టోల్‌ప్లాజా వద్ద నిలిచిన వాహనాలు!

సంక్రాంతి పండుగ కోసం సొంతూళ్లకు వెళ్లిన హైదరాబాద్ వాసులు తిరుగు ప్రయాణమయ్యారు. సంక్రాంతి కోసం ఇళ్లకు వెళ్లడంతో పండుగకు ముందు హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే రహదారి కిక్కిరిసిపోయింది. ఇప్పుడు తిరుగు ప్రయాణంలో విజయవాడ - హైదరాబాద్ మార్గంలో వాహనాల రద్దీ పెరుగుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లా పంతంగి టోల్ ప్లాజా వద్ద హైదరాబాద్‌కు వెళ్లే మార్గంలో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. పంతంగి టోల్ ప్లాజాలోని 12 టోల్‌బూత్‌ల ద్వారా ఏపీ నుంచి తెలంగాణ వైపుకు వాహనాలను అనుమతిస్తున్నా రు. ఇక్కడ కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయా యి. ఏపీ నుంచి హైదరాబాద్ బయలుదే రడానికి రావ డంతో విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, గుంటూరు తదితర బస్టాండ్లలో ప్రయాణికుల రద్దీ కూడా పెరుగుతోంది. రద్దీని దృష్టిలో ఉంచుకొని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాలకు అదనపు బస్సులను నడుపుతోంది.

# నేవీలోకి 2 యుద్ధ నౌకలు, ఒక జలాంతర్గామి

భారత దేశ చరిత్రలో మూడు యుద్ధ నౌకలను ఒకేసారి ప్రారంభించడం ఇదే ప్రప్రథమమని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. బుధవారం మహారాష్ట్రలోని ముంబై డాక్ యార్డ్ లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. దేశీయంగా అభివృద్ధి చేసిన రెండు యుద్ధ నౌకలు, ఫ్రాన్స్ సహకారంతో అభివృద్ధి చేసిన జలాంతర్గామిని మోదీ ప్రారంభించి, జాతికి అంకితం చేశారు. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక విధ్వంసక నౌకలలో ఒకటిగా ఐఎన్ఎస్ సూరత్ నిలవనుందని ఆయన పేర్కొన్నారు. పీ 17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక ఐఎన్ఎస్ నీలగిరిని, పీ75 కింద రూపొందించిన జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్ షీర్ లను మోదీ ప్రారంభించారు. వీటి రాకతో భారత నావికాదళం మరింత బలపడిందని చెప్పారు. యుద్ధ నౌకల అభివృద్ధిలో 75 శాతం స్వదేశీ పరిజ్ఞానం ఉందని చెప్పారు. జలాంతర్గామిని ఫ్రాన్స్ కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో అభివృద్ధి చేశామని ప్రధాని వివరించారు. ఈ మూడింటినీ భారత దేశంలోనే తయారుచేశామన్నారు. ప్రపంచంలో బలమైన శక్తిగా భారత్ మారబోతోందని, సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ లక్ష్యంగా పనిచేస్తున్నామని మోదీ చెప్పారు. ఈ సందర్భంగా నేవీ సిబ్బందికి ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.

# నేతన్నలకు మద్దతివ్వండి

- మొదటి పేజి తరువాయి

ప్రతి ఒక్కరూ వారికి మద్దతుగా నిలిచి ఆదుకోవడం ద్వారా మన వారసత్వ కళలను కాపాడుకోవాలని కోరారు. ఈ సందర్భంగా లోకేశ్ పోస్టును బ్రాహ్మణి రీపోస్టు చేశారు. మంగళగిరి చేనేత చీర చాలా ప్రత్యేకంగా ఉందని పేర్కొన్నారు. గొప్ప నైపుణ్యంతో తీర్చిదిద్దిన చీరను తీసుకోవడం సంతోషాన్నిచ్చిందని వివరించారు.

# ఈ నెలాఖరులోపు నామినేటేడ్, కార్పొరేషన్ల చైర్మన్ల భర్తీ

- మొదటి పేజి తరువాయి

వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ భేటీకి మహేష్ గౌడ్ హాజరయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ ఏడాది పాలనతో పాటు.. నామినేటేడ్, కార్పొరేషన్ చైర్మన్ల భర్తీ, మంత్రి వర్గ విస్తరణ, లోకల్ బాడీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ భేటీ అనంతరం మహేష్ గౌడ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఫిబ్రవరి తొలి లేదా రెండో వారంలో తెలంగాణలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభ ఉంటుందని తెలిపారు. సూర్యపేట లేదా ఖమ్మంలో రాహుల్ గాంధీ సభ ఉంటుందని పేర్కొన్నారు. అలాగే.. గత కొంత కాలంగా పెండింగ్ లో కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ఇవాళ జరిగిన సమావేశంలో పీసీసీ కార్యవర్గ కూర్పుపై చర్చించామని తెలిపారు. ప్రజల్లో ఉన్న నేతలకే డీసీసీ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని దిశానిర్ధేశం చేశారని మహేష్ గౌడ్ తెలిపారు.

# బీఆర్ఎస్ కాదు.. బీ‘ఆర్ఎస్ఎస్’: గులాబీ పార్టీకి సీఎం రేవంత్ కొత్త పేరు

- మొదటి పేజి తరువాయి

తమకు పక్షపాత ధోరణి లేదని కుండబద్దలు కొట్టారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులపైనా దాడులు జరిగాయని అన్నారు. బీజేపీ జూటా మాటలు చెప్పే పార్టీ అని విమర్శించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలపై ఫోకస్ పెట్టాల్సిన అవసరం లేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ స్వాతంత్ర్య విషయంలో మోహన్ భగవత్ వెంట ఉంటారా..? లేక దేశం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమర యోధుల పక్షాన నిలుస్తారా..? అన్నది తేల్చాలని సీఎం డిమాండ్ చేశారు.

### 140 ఏండ్ల చరిత్ర ఉన్న పార్టీకి ఇప్పుడు సొంత భవనం

140 ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సొంత భవనం కల సాకారమైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ స్వార్థం లేకుండా దళితులు, గిరిజనులు, మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పనిచేస్తోందని అన్నారు. నిన్న గాక మొన్న వచ్చిన ప్రాంతీయ పార్టీలతో పాటు బీజేపీ సైతం సొంత కార్యాలయ భవనాలను సమకూర్చుకున్నాయని చెప్పారు. ప్రాంతీయ పార్టీల ఆర్థిక స్థితిగతులు ఏవిధంగా ఉన్నాయో చూడాలని అన్నారు. దేశ భవిష్యత్తు కోసం ప్రణాళికా రచన ఈ ఆఫీసు నుంచే జరగబోతోందని చెప్పారు.

## బాధిత కుటుంబానికి సంఘసేవకర్త అయిత పరంజ్యోతి ఆర్థిక సహాయం



**(సీ కే న్యూస్),చేగుంట:** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు డ్రైవర్ గురువేశం కూతురు రాజమణి ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల అనుసారంగా ప్రముఖ సంఘ సేవకులు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిత పరంజ్యోతి వారి కుటుంబానికి పరామర్శించి వారికి నగదు 5000 వెలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మ్యాకల రవికుమార్, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు చింతల సిద్ధిరాములు, నాయకులు మ్యాకల శ్రీనివాస్, మ్యాకల నాగులు, తలకొక్కుల అశోక్, తుమ్మల వెంకటేష్, చిన్న డిష్ రాజు, బిక్షపతి, తిరుపతి,వెంకటేష్,సాలిపేట పోషాద్రి,భూములు సాయిలు తదితరులు ఉన్నారు

## భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 15,**
భద్రాచలం ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విక్రాంత్ కుమార్ ని భద్రాచల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.
ఏఎస్పీని కలిసిన కాంగ్రెస్ నాయకులు.
భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, భద్రాచల పట్టణ హోటల్లో అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి బత్తుల కృష్ణారెడ్డి, పట్టణ ప్రముఖులు ధనకొండ ప్రసన్న,గుండ అశోక్,పునీత్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కాంగ్రెస్ యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్**



**(సీ కే న్యూస్) చేగుంట :**బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ ఆర్థిక సహాయం చేగుంట మండల కేంద్రానికి చెందిన ఆదేపు రాజమణిలి ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ కుటుంబానికి పరామర్శించి 5000 ఆర్థిక సహాయం అందజేశారు . ఈ కార్యక్రమంలో సంద్రుగు రాజు ,ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు చింతల సిద్ధిరాములు, విజయ్, శేఖర్, పోషద్రి,సురేశ్, సంజు, సూరజ్, తదితరులు ఉన్నారు.

## సుంకిశాల గ్రామంలో వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేత.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 15.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో గణేష్ యూత్ సభ్యుల సమక్షంలో వాలీబాల్ టోర్నమెంట్ క్రీడోత్సవాలు, గ్రామ పెద్దలు చెరుకు శివయ్య గౌడ్ ఈ తాప రాములు పైల ఉపేందర్ రెడ్డి గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు పాల్గొని ప్రారంభించారు. పోటీలోప్రథమ బహుమతి గణేష్ యూత్ సభ్యులు గెలుపొందినారు.
గెలుపొందిన విజేతలకు గ్రామ పెద్దలు సీల్డ్ బహుమతి అందజేసిసంక్రాంతి శుభాకాంక్షలు తెలిపినారు. క్రీడలు ఉల్లాసానికి ఐక్యమత్యానికి స్నేహానికి తోడ్పాటుగా ఉంటాయని ఇలాంటి క్రీడోత్సవాలు ప్రతి సంవత్సరం నిర్వహించాలని గ్రామ పెద్దలు మీడియా ద్వారా మాట్లాడినారు.
ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నవీను వినయ్ జావీద్ శాంతి విజయేందర్ బాలు శివ నిఖిల్ పవన్ ప్రవీణ్ రెడ్డి యువకులు పాల్గొన్నారు.

# బలమైన విప్లవం కార్మిక ఉద్యమాన్ని నిర్మిద్దాం

### 18న కొత్తగూడెంలో ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయండి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 15,** దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్ విధానాలకు అనుగుణంగా కార్మికుల శ్రమ దోపిడీ విచ్చలవిడిగా సాగిస్తున్నాయని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 29 కార్మిక చట్టాల పునరుద్ధరణ నాలుగు లేబర్ కోడిగా ఉపసంహరణ ఉద్యోగ ఉపాధి వేతనాల పెరుగుదల కోసం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికులు సమస్యల పోరాటాలకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని ఇందులో భాగంగా కొత్తగూడెంలో జనవరి 18 జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టి యు ఉపాధ్యక్షులు జే సీతారామయ్య అన్నారు.
దేశవ్యాప్తంగా ప్రాతినిధ్యం వహిస్తున్న రెండు విప్లవ కార్మిక సంఘాలైన ఐ ఎఫ్ టి యులు సంయుక్త%శీ%గా చర్చలు జరుపుకొని విలీనానికి సిద్ధమైన సందర్భంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి విలీన సభను కొత్తగూడెం క్లబ్లో ఈ నెల 18 నిర్వహిస్తున్న సందర్భంగా ఐఎఫ్ టియు కార్యాలయంలో



ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీతారామయ్య మాట్లాడుతూ కొత్తగూడెంలో జరిగే రాష్ట్రస్థాయి విలీన సభను జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, ఆటో,మోటార్ కార్మికులు,భవన నిర్మాణ, హామాలి కార్మికులు, ఇతర అన్ని విభాగాల కార్మిక సోదరులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి రాసుద్దీన్, ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరావు, సహాయ కార్యదర్శి ఎన్.సంజీవ్, రామక్రిష్ణ, కొండలరావు, నరసింహ, లక్ష్మి, కళ్యాణి, దేవి, లావణ్య తదితరులు పాల్గొన్నారు

## జనవరి 1 నుండి 31 వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు



- రవాణా శాఖ భద్రాచలం కార్యాలయంలో ప్రమాదల నివారణకు అవగాహన
- ఎంవిఐ సంఘం వెంకట పుల్లయ్య.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 15,**రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం భద్రాచలం రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ భద్రాచలం కార్యాలయంలో. లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్, ఆటో రిజిస్ట్రేషన్ మరియు ఫిట్నెస్ కు వచ్చిన వాహన దారులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై రవాణా శాఖ అధికారి సంఘం వెంకట పుల్లయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించడం, వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్ట్ డ్రైవింగ్, మూల మలుపుల వద్ద నిదానంగా వెళ్లడం హారన్ కొట్టడం రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు ముందు రోజు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలంల లో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వాహనదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కార్యాలయం కు వచ్చిన వారితో నియమ నిబంధనలు పాటిస్తాను అనే ప్రతిజ్ఞ కూడా ప్రతి ఒక్కరితో చేయించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.
ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు.

## మహిళపై హత్యాచారం చేసిన దుండగులను పట్టుకున్న పోలీసులు





**(సీ కే న్యూస్) చేగుంట** మెదక్ జిల్లా చేగుంట మండల్, 11.01.2025 శనివారం నాడు రామంతాపూర్ గ్రామ శివారులోని జాతీయ రహదారి 44 పక్కన ఉన్న శ్రీ హంస ఫ్యామిలీ రెస్టారెంట్ పక్కన గల అంబేద్కర్ విగ్రహం వెనుకల మతిస్థిమితం లేని ఒక మహిళా మీద ముగ్గురువ్యక్తులు తేదీ 08.01.2025 నాడు ఉదయం 04:30 గంటల సమయంలో మహిళ పై అత్యాచారం చేసినారని ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి బాధితురాలిని గుర్తించడం జరిగినది. అత్యాచారం చేసిన ముగ్గురు దండుగులు చేగుంట మండల్ మరియు చిన్న శంకరంపేట్ కు షాపులకు, కోళ్ళు సప్లయ్ చేసే వెహికల్ మీద డ్రైవర్ మరియు హెల్పర్ లుగా పనిచేసే వారిగా గుర్తించి, తేదీ 13.01.2025 నాడు నేరస్థులుగా గుర్తించగ నేరస్తులు
%ూ%-1 సయ్యద్ ఆఫ్రోజ్, %ా/శీ% జాకిర్, వయస్సు: 24 సం.లు, వృత్తి: డ్రైవరు, నివాసం : తూప్రాన్.
%ూ%-2 గౌరి బసవరాజ్, %ా/శీ% జగన్నాథం, వయస్సు: 21 సం. లు, వృత్తి: లేబర్, కులం: లింగాయత్, నివాసం చేగుంట,
%ూ%-3 మహమ్మద్ సాహిల్ షాహెబ్, %ా/ా% ఇలియాజ్, వయస్సు 21 సంవత్సరాలు కులం: ముస్లిం, నివాసం : హౌరియా తాలూకా, బాకా జిల్లా, బీహార్ రాష్ట్రం ప్రస్తుత నివాసం చేగుంట, నిందితులను పట్టుకోని కోర్టులో హాజరుపర్చడం జరుగుతుంది, రామయంపేట సీఐ, వెంకట్ రాజ్ గౌడ్, చేగుంట ఎస్సై, కానిస్టేబులను, అభినందించారు,

# పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయం లో వైభవంగా మకర జ్యోతి దర్శనం.

- పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల.
- మకర సంక్రాంతి సందర్భంగా పలు దేవాలయాల్లో పూజల్లో పాల్గొన్న కొత్వాల దంపతులు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 15,** మకర సంక్రాంతి సందర్భంగా అయ్యప్ప స్వామి దీక్ష పరులు పవిత్రంగా చేసుకునే మకర జ్యోతి దర్శనాన్ని కనుల పండుగల నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోనే పేరొందిన అయ్యప్ప స్వామి దేవాలయం లో మంగళవారం సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వామి దేవాలయం ప్రధాన పూజారి మాధవన్ నంబూద్రి, సహాయ పూజారి బృందావనం నరసింహ మూర్తి ల ఆధ్వర్యంలో తెల్లవారు జాము నుండే పూజలు నిర్వహించారు. శబరిమలై జ్యోతి దర్శనం మాదిరి పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో జ్యోతి దర్శనం నిర్వహించారు. మకర జ్యోతి దర్శనంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డీసీఎంఎస్



చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. దేవస్థానం ట్రస్ట్ సభ్యులు మేడిద సంతోష్ గౌడ్, కనగాల రాంబాబు, బందెల శ్రీనివాస్, కాల్వ భాస్కరరావు, మిర్యాల కమలాకర్, భక్తులు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.
సంక్రాంతి సందర్భంగా దేవాలయాల్లో పూజలు చేసిన కొత్వాల దంపతులు
మకర సంక్రాంతి సందర్భంగా మంగళవారం కొత్వాల తో పాటు సతీమణి కొత్వాల విమలాదేవి దంపతులు, కుటుంబ సభ్యులు పాత పాల్వంచ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, మైసమ్మ తల్లి దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి కి నిదర్శనం మకర సంక్రాంతి

**ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి**





**(సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల కేంద్రంలో సంక్రాంతి, గాలి పటాలను మన సంస్కృతిని తెలియజేస్తాన తెలంగాణలో తొలి పండగ మకర సంక్రాంతి అని, సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి సంక్రాంతి పండుగ సందర్భంగా ఆయన మాట్లాడుతు, సంక్రాంతి పండుగ మూడు రోజుల పండుగని . మన సంస్కృతి సాంప్రదాయాలతో, పిండి వంటలు, ముగ్గుల పోటీలతో ఆటపాటల, రూపంలో నిర్వహించడం జరుగుతుందని,అనంతరం పట్టణంలో ఉన్న చిన్న పిల్లలకు గాలిపటలు, అందజేయడం జరిగింది,
ఈ కార్యక్రమంలో చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్,అయిత రఘురాములు, స్టాలిన్ నర్సిములు, కొండి శ్రీనివాస్, తోడుపునూరి మహేష్, కార్తీక్,కర్రే తిరుపతి,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





**సి .కె.న్యూస్ .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ షౌకత్ అలి:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లో ఉన్న జర్నలిస్ట్ క్లబ్ బూర్గం పహాడ్ మీడియా సభ్య లందరూ మర్యాదపూర్వకంగా మండల తహశీల్దార్ మండల యస్.ఐ.కలిసి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.తర్వాత బూర్గంపహడ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరించిన బూర్గంపహాడ్ మండల తహసిల్దార్ మమ్మద్ ముజాహిద్ మరియు బూర్గంపహాడ్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ .ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ ఘని కార్యదర్శి ముత్యాల శేఖర్.
క్లబ్ సభ్యులు
మహమ్మద్ షౌకత్ అలీ,రవిందర్ రెడ్డి
పుల్లారావు. దాసు. ఎం జ్యోతి. నయుం. మహేష్, పులి రాజు. తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలు

- లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను విజయవంతం చేయాలి.
- లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ.
- మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం.
- ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి.
- జిల్లా, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలి.
- ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాలి.
- ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలి.
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 15,**అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కొత్తగూడెం మరియు భద్రాచలం ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు మరియు తదితర అధికారులతో ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లు) విధివిధానాల పై టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16 నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వే లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని, అలాగే 16 నుంచి 20 వరకు లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, 21 నుంచి 25 వరకు డేటా ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని, ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదుల పై రిజిస్టర్ లను, కంట్రోల్ రూం లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, ఈ సర్వే, గ్రామ సభల పట్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.

### రైతు భరోసా పథకం

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందు కు గాను వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూ భారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. ఈ నెల 16వ తేదీ నుంచి ప్రతి రెవెన్యూ గ్రామాల వారీగా ఏఈఓ, ఆర్ఐ, సర్వేయర్ లు ఒక బృందంగా ఏర్పడి, కలిసికట్టుగా పనిచేయాలని, ఇందుకోసం ఆయా మండలాల తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా జాబితాలోని అన్ని సర్వే నంబర్ లను క్షేత్రస్థాయిలో సందర్శించి, వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను ధృవీకరించు కోవాలని ఆదేశించారు. 3 లేదా 4 గ్రామాలకు కలిపి ఒక మండల స్థాయి క్లస్టర్ నోడల్ అధికారిని నియమించాలని, అలాగే ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులన్నీ క్రోడీకరించు కోవడంతో పాటు గ్రామాల మ్యాపులను పరిశీలించాలన్నారు. ఈ యోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతనే వెల్లడించాలని తెలిపారు.

### ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 నగదు సాయం అందించనున్న నేపథ్యంలో 2023-24 సంవత్సరానికి గాను కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రస్థాయి నుంచి జిల్లాల వారీగా వచ్చిన ముసాయిదా అర్హుల జాబితాలో లబ్ధిదారుల ను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలని, ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపిడిఓ ఉంటారని, ఎంపిడిఓలు, ఎంపిఓలు సమన్వయం%ఎ%తో పనిచేయాలని, అలాగే ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రచురించాలని, చదివి వినిపించాలని, ఎలాంటి అపోహలు తలెత్తకుండా గ్రామ సభల్లో చర్చించి, ఆమోదించడం జరుగుతుందని సూచించారు. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు గ్రామ సభల్లో వస్తే, వాటిని స్వీకరించి, పరిశీలించి, పది రోజుల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### కొత్త రేషన్ కార్డులు

కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని పేద కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మునిసిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారని, అలాగే భూములు, ఆదాయం తదితర అంశాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శులు కుటుంబాల వివరాలను సేకరించాలని సూచించారు. అందుకు సంబంధించిన ఫీల్డ్ వెరిఫికేషన్ ఫార్మ్ లో కుటుంబాల సమగ్ర వివరాలను తప్పులు లేకుండా నమోదు చేసి, ఈ ముసాయిదా జాబితాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతే అమోదించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ఒక రేషన్ కార్డు ఒక వ్యక్తికి ఒకే చోట ఉండాలన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల పథకం

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జీఓ నంబర్ 7 ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గృహాలు, ఇళ్లు లేనివారు, పూరిగుడిసెలు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం ఉన్నవారు, నిర్మాణానికి స్థలం ఉన్నవారు అర్హులను తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందుకోసం ఈ నెల 18 లోగా ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్ లాగిన్ లలో ఎటువంటి లోపాలు దొర్లకుండా సూపర్ చెక్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒకటే ఇల్లు కేటాయించేందుకు గాను ఏఐ, జియో ట్యాగింగ్ ద్వారా డీడూప్లికేషన్ చేయాలని సూచించారు. అలాగే ఏమైనా పొరపాట్లు ఉంటే పీడీ హౌసింగ్ కు పంపించాలని, వివరాలను సరిదిద్దేందుకు ఎడిట్ ఆప్షన్ కల్పించినట్లు వివరించారు.

అదే విధంగా గ్రామ సభల నిర్వహణకు యాక్షన్ ప్లాన్ ను తయారు చేయాలని, గ్రామ సభలకు ఆర్ఐ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడాలని, వార్డు సభలకు వార్డు అధికారి, డిప్యూటీ తహసీల్దార్, ఏఈ బృందంగా ఉండాలని, 4 (లేదా) 5 గ్రామాలకు కలిపి క్లస్టర్ వారీగా ఎంపిడిఓ, తహసీల్దార్, సూపరింటెండెంట్ సమన్వయ బృందంగా నియమించాలని సూచించారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల ప్రక్రియలు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

ఈ ప్రక్రియకు సరిపడా కంప్యూటర్ లను ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్ లను అందుబాటులోకి తీసుకోవాలని, ప్రతి క్లస్టర్ వారీగా ఒక సిస్టమ్ ఉండాలన్నారు. అలాగే ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు.

## మండల్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ రాయల్ ప్రీమియం క్రికెట్ సీజన్ టు విజేత హామీగో.హానర్స్





**(సీ కే న్యూస్) చేగుంట :** విజేతలకు బహుమతి అందచేసిన దుబ్బాక యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉస్మాన్

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్లనవీన్ కుమార్

మెదక్ జిల్లా చేగుంట మండల్ పరిదిలోని వడియారం గ్రామం లో నిర్వహించిన రాయల్ ప్రీమియం లీగ్ సీజన్ టూ క్రికెట్ టోర్నమెంట్.కు స్పాన్సర్ దుబ్బాక నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సయ్యద్ హుస్సమ్ ముద్దీన్, మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు మొత్తం 9 టీములు ఆడడం జరిగింది వడియారం గ్రామానికి చెందిన టీమ్ హామీగో విన్నర్, రన్నర్ గా డైనమిక్ బుల్స్ గెలుపొందారు వీరికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ బహుమతి ప్రధానం చేశారు, ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ఓటమి సహజమని , ఓడినవారు గెలుపేలక్ష్యంగా ముందుకు సాగాలని వారుకోరారు, బాధపడకుండా గెలుపు కోసం ప్రయత్నం చేయాలని అన్నారు, గెలిచిన వారికి అభినందనలు తెలిపారు , ఈ కార్యక్రమం లో ఆర్గనైజింగ్ ఇంచార్జ్ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సయ్యద్ ఉస్సమోద్దీన్,, మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, జనరల్ సెక్రటరీ ముజామిల్, కొండి శ్రీనివాస్, నాగార్జున రామకృష్ణ గౌడ్, పల్లెక్రాంతి కుమార్, టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## టేకులసోమవారం గ్రామంలో ధూమ్ ధామ్ గా సంక్రాంతి సంబరాలు.

**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 15.** జిల్లా నాయకులు చేగురి మల్లేశం సౌజన్యంతో.

సంక్రాంతి సంబరాలలో భాగంగా గ్రామస్థాయి క్రీడలు నిర్వహించడం జరిగింది...

విజేతలకు చేగూరి మల్లేశం గారి సహకారంతో బహుమతులు అందజేత...

యాదాద్రి భువనగిరి జిల్లా: వలిగొండ మండలం-: టేకులసోమారం గ్రామంలో సంస్కృతి సాంప్రదాయాలతో పాటు గ్రామస్థాయి క్రీడలు ప్రోత్సహించి వారిలో నైపుణ్యాన్ని వెలుగు తీయడమే మా లక్ష్యం అని చేగూరి మల్లేశన్న గారి యువసేన ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు శ్రీకారం చుట్టామని కాంగ్రెస్ పార్టీ నాయకులు చేగూరి మల్లేశం గారు అన్నారు...

12.01.2025.ఆదివారం రోజున మొదలై గ్రామస్థాయి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ మహిళలకు ముగ్గుల పోటీ, చిన్నారులకు కుర్చీలాట,యువతకు క్రికెట్, వాలీబాల్, 15.01.2025. బుధవారం రోజున ముగిసాయి నాలుగు రోజుల్లో నిర్వహించే ఆటలలో గెలుపొందినవారు

క్రికెట్ ప్రథమ బహుమతి ట్రోఫీ రేఖల శశాంక్ 'కో" టీం.(5,116/-)

ద్వితీయ బహుమతి సర్వాయి పాపన్న యూత్ టీం.. 2,116/-

వాలీబాల్ రేకల శశాంక్ "కో.టీం

ప్రథమ బహుమతి 2,116/-

వాలీబాల్ ద్వితీయ బహుమతి అంబేద్కర్ యూత్



జూనియర్స్ టీం.

1,116/-

ముగ్గుల పోటీ ప్రథమ బహుమతి మీసాల స్రవంతి, 2,116/-

ద్వితీయ బహుమతి నందిని 1,516/-

తృతీయ బహుమతి చేగూరి సౌందర్య 1,116/-

ముగ్గుల పోటీలో పాల్గొన్న కన్సోలేషన్ బహుమతి 516/- చొప్పున ముగ్గురికి ఇవ్వడం జరిగింది,, అలాగే ముగ్గులు వేసిన ప్రతి ఒక్క మహిళకు టిఫిన్ బాక్సులు , కుర్చీల ఆట గెలుపొందిన చిన్నారులకు టిఫిన్ బాక్స్ లు , క్రికెట్ టీం లో పాల్గొన్న 6 టీం.సభ్యులకు షీల్డ్ లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చేగూరి మల్లేశం గారి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది...

ఈ సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, పార్టీలకతీతంగా అత్యధిక సంఖ్యలో పాల్గొని నాలుగు రోజుల సంక్రాంతి సంబరాలు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు..

ఈ కార్యక్రమంలో మల్లేషన్న యువసేన టీం సభ్యులు పాల్గొన్నారు..

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 48 వేల రూపాయలు,అందజేత.



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 15.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామానికి చెందిన వల్లపు మహేష్ తండ్రి నర్సింహకు.

వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 48 వేల రూపాయలు లను, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సంక బుడ్డి శ్రీను మరియు మాజీ సర్పంచి రాచకొండ బచ్చయ్య సమక్షంలో అందజేసినారు.

సంకబుడ్డి శీను మాట్లాడుతూ, సీఎం రిలీఫ్ ఫండ్, చెక్కుఅనేది, నీరుపేదలకు ఒక వరం లాంటిదని మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు, రాచకొండ నవీను మల్ల మహేష్ పాక మహేష్ సంకబుడ్డి మహేష్ సంక బుడ్డి రాజు నరాల వెంకటేశం రాచకొండ సాలయ్య యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు కళ్ళు మెమోరియల్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్

**ఫైనల్ చేరిన టేకులపల్లి టైగర్స్, న్యూ స్టార్ 11 టీమ్స్**




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 15 :**టేకులపల్లి మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కల్లు మెమోరియల్ కప్ 2025 కొత్తతండా పంచాయతీ లోని న్యూ స్టార్ 11యూత్ నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్లో బుధవారం సెమీ ఫైనల్లో మ్యాచ్ వెంకట్యతండా, టేకులపల్లి టైగర్స జట్లు మధ్య జరిగిన మ్యాచ్ నువ్వ నేనా అన్నట్టుగా జరిగిన మ్యాచ్లో టేకులపల్లి టైగర్స్ విజేతలుగా నిలిచారు. ఈ మ్యాచ్లో బౌలింగ్ లోను, బ్యాటింగ్ లోను ఉత్తమమైన ప్రతిభ కనబరిచిన టైసన్ కు పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందజేశారు.నేడు అనగా ఈ నెల 16వ తేదీన జరిగేటువంటి ఫైనల్ లో టేకులపల్లి టైగర్స్, న్యూ స్టార్ 11 టీమ్లా మధ్య ఫైనల్ మ్యాచ్ తో ఈ టోర్నమెంట్ ముగుస్తుంది. ఈ మ్యాచ్లో విజేతలకు మొదటి బహుమతి 25000 రూపాయలు, రన్నర్ కు రెండవ బహుమతి 15000 రూపాయలను స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య , జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ , టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ చేతుల మీదుగా ఇవ్వడం జరుగుతుంది అని కళ్ళు మెమోరియల్ మేనేజ్మెంట్ కుమార్, వెంకటేష్, హనుమంతు, వంశీ, రాజా తెలిపారు.

## స్వర్గీయులు, దైవసమానులు,పంపాన వంశస్తులు

- పంపాన నారాయణరావు, రత్నమ్మ, మరియు వారి కుమారులు పంపాన అప్పల మ్మూర్తి బ్రదర్స్ జ్ఞాపకార్థం
- సంక్రాంతి పండుగ సందర్భంగా పంపాన ఆనంద్ దంపతులు అన్న సమర్పణ







**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 15 :** పెదవాల్తేరు పంపాన వంశస్తులు, స్వర్గీయులు,దైవ సమానులు తాతయ్య,నాన్నమ్మ పంపాన నారయణరావు,రత్నమ్మ,పంపాన నారయణరావు,రాంమ్మూర్తీ బ్రదర్స్,తండ్రీ అప్పల మ్మూర్తి ,పిన తండ్రులు, వెంకటరావు ,సాంబమ్మూర్తి,క్రిష్ణా , సత్యనారాయణ ,బాస్కరరావు ,రామచంద్రరావు ,మరియు ,పిన్నమ్మలు,సుందరి కుమారి,పార్వతీ,దివ్య దీవెనలతో, సంక్రాంతి పర్వ దినమున వారి పెద్దలు జ్ఞాపకార్ధం,నిరుపేదలకు అన్నదానం, వస్త్రదానం,పంపిణీ. పంపాన ఆనంద్, పద్మావతి కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో, రెడ్ క్రాస్ సొసైటీ నిరాశ్రాయుల వసతి నందు నిరుపేదలకు,వృద్ధులకు, అన్నదానం, వస్త్రదానం, పండ్లు,బిస్కేట్లు,వాసింగ్ పౌడర్,సబ్బులు, అందజేయడంమైనది.ఈ కార్యక్రమం లో వారి మాతృమ్మూర్తులు, ,సులోచన,సావిత్రీ,వరలక్ష్మి, అనంత లక్ష్మి, శాంతకుమారి, లక్ష్మి, మరియు,ఆనంద్,పద్మ,శ్రీధర్,అశోక్, రాజేష్ సుధా,,రామకుమారి, ఇంద్రాణి,జైశ్రీ,మేఘన,గీతిక,భవ్యశ్రీ, ప్రీతమ్,మాధవ్, రెడ్ క్రాస్ సొసైటీ నిర్వాహకులు మురళి పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ ఆర్ సంక్రాంతి క్రికెట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు.

క్రికెట్ లో ఫస్ట్ ప్రైజ్ విజేత లింగరాజు పల్లి టీం.




సి కె, న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 15. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మా%శీ%దాపూర%శీ% గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త ప్రజా సేవకులు, సోలిపురం శ్రీకాంత్ రెడ్డి సౌజన్యంత.
ఎస్ ఎస్ ఆర్ సంక్రాంతి క్రికెట్ పోటీలు నిర్వహించినారు.
క్రికెట్ పోటీలో మొదటి ప్రైస్ లింగరాజుపల్లి క్రికెట్ టీం సభ్యులు గెలుపొందినారు.
వారికి షీల్డ్ సోలిపురం శ్రీకాంత్ రెడ్డి, అందజేసినారు.
ఈ కార్యక్రమంలో లింగరాజు పల్లి గ్రామ పెద్దలు బొడిగ లింగస్వామి బొడ్డుపల్లి వెంకటేశం బొడిగె సాయిలు బోడిగే పెంటయ్య రాజు మహేష్ క్రికెట్ సభ్యులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా జర్నలిస్ట్ విజయ్ కుమార్ పోటీ

**చెట్ల తిమ్మాయిపల్లి గ్రామం అభివృద్ధి శూన్యం**



(సీ కే న్యూస్) చేగుంట :మెదక్ జిల్లా మాసాయిపేట మండలం పరిధిలోని చెట్ల తిమ్మపల్లి గ్రామంలో సర్పంచ్ కి నామినేషన్ వేయడానికి జర్నలిస్ట్ విజయకుమార్ పూర్తిగా అగ్రస్థానంలో ఉన్నాడు అదేవిధంగా ఇప్పటికే గత 20 సంవత్సరాల నుండి ఎస్సీ మాదిగ కులం నుండి ఇప్పటివరకు సర్పంచ్ గా ఎవరూ లేరు కావున ఈ సందర్భంగా జనరల్ వచ్చినప్పటికీ బీసీ వచ్చినప్పటికీ ఎన్నికల విషయంలో ముందుండి నామినేషన్ వేయడానికి సిద్ధంగా ఉన్నాడని తెలిపారు గత 25 సంవత్సరాల క్రితం ఎస్సీ మాదిగ ఉపసర్పంచ్ చేసిన సందర్భాలు ఉన్నాయి 20 సంవత్సరాల క్రితం ఎస్ టి ఇప్పటివరకు చేసిన సందర్భాలు ఉన్నాయి అదేవిధంగా 30 సంవత్సరాల నుండి ఎస్సీ మాదిగ నుండి రాజకీయ నాయకులు బయట ప్రపంచంలోకి రాకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాడు అదేవిధంగా గతంలో అరుంధతి యువజన సంఘం అధ్యక్షునిగా ఐదు సంవత్సరాలు చేశారని తెలిపారు అనంతరం నర్సాపూర్ నియోజకవర్గం ఇన్చార్జిగా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ గా మూడు సంవత్సరాలు చేశామని అన్నారు దానితోపాటు ఉమ్మడి మండలం వెల్దుర్తి ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షునిగా ఐదు సంవత్సరాలు చేసిన అనుభవాలు ఉన్నాయని చెప్పారు ఇప్పటికైనా ఎస్సీ మాదిగ నోటిఫికేషన్ రావాలని లేక జనరల్ నోటిఫికేషన్ రావాలని చెట్లా తిమ్మాయిపల్లికి బీసీలకు గాని రెడ్డిల గాని ఎలాంటి రిజర్వేషన్లు ప్రకటించద్దని ఖండించారు అభివృద్ధి బాటలో నడవాలంటే జనరల్ నోటిఫికేషన్ లేక ఎస్సీ మాదిగ నోటిఫికేషన్ రావాలని తెలంగాణ బీమ్ ఆర్మీ మెదక్ జిల్లా అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు అదేవిధంగా తెలంగాణ బీమ్ ఆర్మీ రాష్ట్ర కమిటీ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ప్రచారంలో నామినేషన్ లో పాల్గొంటారని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాన్ శీను హామీ ఇచ్చారని ప్రచారంలో మీరు పాల్గొనవచ్చు అని తెలిపారు

# డయాలసిస్ యూనిట్లను ప్రజలకు అందుబాటులోకి తేవాలి.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 15,
కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి అదనంగా కేటాయించ బడిన డయాలసిస్ యూనిట్లను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ జితేశ్విని పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రతి వార్డును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఔట్ పేషెంట్ వార్డులో ఎక్స్రే యంత్రం పనిచేయక పోవటానికి గమనించి దీనిని ఎందుకు వాడటం లేదు అని సిబ్బందిని ప్రశ్నించారు, అది పాడైందని సిబ్బంది చెప్పగా కొత్త ఎక్స్రే యంత్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో ఎంతమంది డ్యూటీ డాక్టర్లు మరియు సిబ్బంది అందుబాటులో ఉన్నారు అని తనిఖీ చేశారు. ఆస్పత్రి ఆవరణలో చేపడుతున్న డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ పనులు వారం రోజులలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ పనులను త్వరితగతిని పూర్తి చేసి డయాలసిస్ యూనిట్లు ప్రజల అవసరానికి ఉపయోగపడేలా త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా క్యాజువాలిటీ వార్డును మరొక చోటికి షిఫ్ట్ చేయాలని అధికారులు ఆదేశించారు. సివేస్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ పరిశీలనలో ఆసుపత్రి సిబ్బంది ఆర్ అండ్ బి అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న జాతరలో పాల్గొన్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి







(సీ కే న్యూస్) చేగుంట :బండ మల్లన్న టెంపుల్ కు 25 లక్షల రూపాయలతో సిసి రోడ్ ను మంత్రి గారి సహకారంతో మంజూరు.
దేవాలయానికి నీటి వసతి కల్పిస్తాం.
దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.
అక్బర్ పేట భూంపల్లి మండలంలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో గల బండ మల్లన్న జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బండ మల్లన్న దేవాలయానికి 25 లక్షల రూపాయల సీసీ రోడ్డును మంత్రిగారి సహకారంతో మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే దేవాలయానికి నీటి ఎద్దడి ఉన్నదని తన దృష్టికి వచ్చిందని తొందర్లోనే నీటి వసతి కల్పిస్తామని తెలిపారు. సంక్రాంతి రోజు బండ మల్లన్న జాతర జరగడం చాలా విశేషకరమని తెలిపారు. వీరారెడ్డి పల్లి, జంగాపల్లి, గాజులపల్లి గ్రామాలకు చెందిన ఎడ్లబండ్లతో గుడి చుట్టూ తిరగడం చాలా సంతోషకరమని దీన్ని ఇక్కడి ప్రజలు సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవడం ఆనందించదగ్గ విషయమని తెలిపారు. ఈ సంక్రాంతి నుండి దుబ్బాక నియోజకవర్గం లో పాడిపంటలు బాగా పండి రైతులకు అధిక లాభాలు రావాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని మల్లన్న స్వామిని కోరుకున్నానని దుబ్బాక బ్లాక్ అధ్యక్షులు, పాతూరి వెంకట్ స్వామి గౌడ్, కోరారు, ఈ కార్యక్రమంలో, విజయపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కమలాకర్, మాజీ సర్పంచులు శంకర్, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు, చిన్న నరసింహారెడ్డి, బాల గౌడ్, నవీన్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు, సుమలత, సత్యనారాయణ, శ్రీధర్, రవీందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, వెంకటేశం, భీమ్ రావ్, రమేష్, ప్రభాకర్ చారి, చందు, సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 15.వర్క ట్ పల్లి గ్రామంలో మీసాల తరుణ్ (చింటూ) యూత్ కాంగ్రెస్ కార్యకర్త మరణించిన కారణంగా వలిగొండ మండల కమిటీ మరియు వర్కట్పల్లి గ్రామ మరియు యూత్ కమిటీ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సాయం కింద 10000 పదివేల రూపాయలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, గారు మండల కో కన్వీనర్ బద్దం సంజీవరెడ్డి, మండల నాయకులు కాసుల వెంకన్న, కొండూరు సాయి, గ్రామ శాఖ మాడుగుల గిరిబాబు, మండల యూత్ ఉపాధ్యక్షులు బంగారి మహిపాల్, బందారపు రవీందర్, శంకరయ్య , రాఘవరెడ్డి , శంకరయ్య , బలరాం రెడ్డి, కందుకూరు వంశీ, రవి, రామకృష్ణ మొదలగుల వారు పాల్గొన్నారు

# భద్రాచలంలో ముచ్చటైన ముగ్గుల ఫోటోలు.






సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 15,భద్రాచలంలో సంక్రాంతి, కనుమ సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. మహిళలు అందంగా వేసిన ముచ్చటైన ముగ్గుల ఫోటోలను పాత్రికేయులకు పంపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గ్రామానికి చెందిన భూక్య కుమారి, కైక వేసిన అందమైన ముగ్గు భద్రాచలం వాసులను ఆకట్టుకుంటోంది.



## రాపత్తు ఉత్సవాలకు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే తెల్లం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 15,దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సన్నిధాన సమీపంలో నెలకొన్న కరకట్ట పరిధిలో జరుగుతున్న ముక్కోటి ఏకాదశి, తెప్పోత్సవ వేడుకల ముగింపనంతరం జరిగే "రాపత్తు ఉత్సవాలకు" ఆలయ కమిటీ వారి ఆహ్వానము మేరకు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి, వేదపండితుల ఆశీర్వాదములు పొందుకున్న భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు.
ఈ ఉత్సవ కార్యక్రమంలో ఆలయ సంబంధిత అధికారులు, కమిటీ ప్రతినిధులు,రాములవారి సేవకులు, భక్తులు, స్థానిక పండితులు తదితరులు పాల్గొన్నారు.

# నీలకంధర నమో, నమః,హరొం,హర, హరహర మహాదేవ శంభో శంకర,

- **శివన్నామ స్మరణతో మారుమోగిన భక్తుల జయ జయ ధ్వనుల తో**
- **వైభవంగా కన్నులపండువుగా సాగిన నీలకంఠుడి మహా రథోత్సవం**
- **లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు, తేరు బజార్ కిటకిట**



ఎమ్మిగనూరు టౌన్ జనవరి 15 సి కే న్యూస్ :కర్నూలు జిల్లా,ఎమ్మిగనూరు లో శ్రీ నీలకంఠటేశ్వర స్వామి జాతర వైభవంగా జరిగింది.హరోం హర,మహాదేవ శంభో శంకర అంటూ శివ నామస్మరణం తో భక్తుల జయ జయ ధ్వనుల తో తేరు బజారు మారుమ్రోగింది. బుధవారం ఎమ్మిగనూరు పట్టణం లో స్థానిక తేరు బజారు లో సాయంకాలం 6 గంటలకు నీలకంఠేశ్వర స్వామి మహా రథోత్సవం వైభవంగా కన్నుల పండువుగా సాగింది.ముందుగా వంశపారంపర్య ధర్మకర్తలు మాచాని నాగరాజు,మాచాని నీల మురళీధర్ ల ఆధ్వర్యంలో ఆనవాయితీ ప్రకారం శ్రీ నీలకంఠేశ్వర స్వామి
ఆలయం నుండి నందికొళ్ళ ఉత్సవం తో భాజా భజంత్రీలతో ఉత్సవమూర్తులను పల్లకోత్సవం లో ఆశీనులను చేసి మహా రథోత్సవం
ముందుకు తీసుకుని రాగా వేదంపండితుల మధ్య వేదమంత్రాలతో హెూమం నిర్వహించారు. అనంతరం కుంభోత్సవం మహా రథోత్సవం కు చేరుకోగానే ఆలయ అర్చకులు ఉత్సవమూర్థులను మహా రాథోత్సవం పై ఆశీనులను చేసి మహా రథం ముందు గొరవయ్యలు నాట్యమాడగా, లక్షాదిమంది తరలివచ్చిన భక్తుల నీలకంధర నమో నమః,హరొం,హర, హరహర మహాదేవ శంభో శంకర అంటూ చేసిన శివన్నామ స్మరణతో మారుమోగిన భక్తుల జయ జయ ధ్వనుల తో శ్రీ నీలకంఠేశ్వర స్వామి మహారథోత్సవం ఎమ్మిగనూరు డివిజన్ డి.ఎస్.పి ఎం ఉపేంద్ర బాబు ఆధ్వర్యంలో కల్పించిన కల్పించిన బందోబస్తు పోలీసు బందోబస్తు మధ్య రథశాల నుండి టోపయ్య స్వామి గుడి రోడ్డు వరకు మహా రథోత్సవాన్ని ఊరేగించారు, అనంతరం తిరిగి రథశాల ముందుకు రథోత్సవాన్ని లాగి నిలిపారు. రథోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు పి తిక్కా రెడ్డి, మంత్రాలయం టిడిపి ఇన్చార్జి రాఘవేందర్ రెడ్డి, ఎమ్మిగనూరు వైకాపా ఇన్చార్జి బుట్టా రేణుక, బుట్టా నీలకంఠప్ప, బుట్టా ప్రతుల్, నియోజకవర్గ వైకాపా సీనియర్ నాయకులు కే జగన్ మోహన్ రెడ్డి, అధికారులు మున్సిపల్ చైర్మన్,డాక్టర్ రఘు,మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్, తహసీల్దార్ శేషఫణి,ఈ కార్యక్రమం లో వంశస్థులైన మాచాని శివశంకర్, శ్రీకాంత్, హనుమేష్, హరిశేఖర్, శివకేశవ, చంద్రశేఖర్, కుల బాంధవులైన మాచర్ల తిమ్మప్ప, గడిగే మోహన్,సరళ సురేష్, గడిగే మోహన్,ఉపేంద్ర, మోని మునిరెడ్డి, కామర్తి గోవిందప్ప, ఎం . లక్ష్మన్న, సత్య, లోకప్ప, బండా శ్రీనివాసులు, నాగిరెడ్డి, సల్వాజి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో వాట్సప్ గవర్నెన్స్

విజన్ ఉన్నవారికి దూరదృష్టి ఎక్కువ. భావితరాల గురించి ఆలోచన చేస్తారు. సమస్యలకు పరిష్కారం కనుగొంటారు. పనులు త్వరగా జరిగేలా చేస్తారు. వ్యయ ప్రయాసలు లేకుండా చూస్తారు. ఉపాధి కల్పనపై దృష్టి పెడతారు.విజన్ ఉంటే.. ఎంత కష్టమైన పని అయినా సులభం అవుతుంది. భావి సమస్యలను పరిష్కరిస్తుంది. ఆటంకాలను తొలగిస్తుంది. అవసరాలను తీరుస్తుంది. వ్యయ ప్రయాసలు లేకుండా చేస్తుంది. రాజకీయాల్లో మంచి విజన్ ఉన్న నేతగా ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు గుర్తింపు ఉంది. టెక్నాలజీని విరివిగా వినియోగించడంలో ఆయన దిట్ట. తెలంగాణ రాజధాని అభివృద్ధికి ఆయన విజనేకారణం. ఇప్పుడు ఏపీ సీఎంగా మరో సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టబోతున్నారు. ఈ క్రమంలో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకురాబోతున్నారు.ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రారంభించబోతున్న వాట్సాప్ గవర్నెన్స్‌తో ప్రజలు పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే అవసరం ఉండదు. ఇంట్లో నుంచే సేవలను పొందవచ్చు. డేట్ ఆఫ్ బర్త్, కులం, నివాసం, ఆదాయం వంటి 150 సర్వీస్‌లు ఆన్‌లైన్‌లో పొందవచ్చు. ప్రజల సమస్యలు, ఇబ్బందులు తొలగించేందుకు ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నారు. సమయం వృథా కాకుండా ఉండడమే కాకుండా డబ్బులు ఆదా అవుతాయని అధికారులు పేర్కొంటున్నారుదేశంలో 64 లక్షల పెన్షన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. పెన్షన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ప్రజలకు ఇస్తుంది. హెల్దీ, వెల్దీ, హ్యాపీ సొసైటీ అనే లక్ష్యాలతో ప్రభుత్వం నూతన సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టబోతోంది. పేదరికం, ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటోంది. చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక పెన్షన్లు రెట్టింపు చేశారు. దీంతో పేదల ఆదాయం పెరిగింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా 199 అన్న క్యాంటీన్లద్వారా పేదల ఆకలి తీరుస్తున్నారు. ఇక పైపులైన్ ద్వారా వంటగాయస్ సరఫరాకు చర్యలు చేపడుతున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని వివిధ వర్గాలకు పెండింగ్‌లో ఉన్న రూ,6,700 కోట్లు విడుదల చేశారు. ఈ ఏడాది పల్లెలకు పండుగ కళ వచ్చిందని సీఎం తెలిపారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలు పండుగలు కూడా ప్రశాంతంగా జరుపుకోలేకపోయారని తెలిపారు. ప్రతీపల్లె, ప్రతీ ఇల్లు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకే స్వర్ణాంధ్ర విజన్ ?2047 కు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ప్రజల తలసరి ఆదాయం, ఆరోగ్యం పెరగాలని ఆకాంక్షించారు. ఇక సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## ఈజీ మనీ కోసం పరకామణిలో చోరి

కలియుగ దైవం శ్రీవేకంటేశ్వరస్వామి కొలువుదీరిన క్షేత్రం తిరుమల. ప్రపంచంలో ఎక్కువ మంది భక్తులు దర్శించుకునే ? త్రం కూడా తిరుమలే. ఇక ఆ ఏడుకొండలవాడు ప్రపంచంలోరె రెండో అత్యంత సంసన్నుడు. నిత్యం కోట్ల రూపాయల ఆదాయం స్వామివారికి వస్తుంది. ఇక ఆయన దర్శనం కోసం లక్షల మంది నిత్యం వస్తుంటారు. కోరిన కోరికలు తీర్చే కొండంత దేవుడిగా కొలిచే తిరుమల వేంకటేశ్వరస్వామికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశీ భక్తులు కూడా తిరుమలకు వస్తుంటారు. అయితే తిరుమల ఆరు నెలలుగా తరచూ వార్తల్లో నిలుస్తోంది. రెండు నెలల క్రితం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి అంశం సంచలనంగా మారింది. తర్వాత వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించారు. ఈ ఘటన మరువక ముందే.. తిరుమల ఆలయం పరకామణిలో చోరీ జరిగింది.తిరుమలలో స్వామివారి కానుకలు నిల్వ ఉంచే పరకామణిలో ఉద్యోగే కన్నం వేశాడు. బంగాంర చోరీ చేసిన గంటలోపే విజిలెన్స్ అధికారులు గుర్తించి నిందితుడిని పట్టుకున్నారు. పెంచలయ్య అనే బ్యాంకు కాంట్రాక్టు ఉద్యోగి పరకామణి మండపంలోని 100 గ్రాముల బంగారం బిస్కెట్ దొంగిలించి వ్యర్థాలు బయటకు తీసుకెళ్లే ట్రాలీలో ఉంచాడు. బయటకు వచ్చిన ట్రాలీలను టీటీడీ విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ట్రాలీ కిందకు వంచినప్పుడు బంగారం బిస్కెట్ బయటపడింది. సీసీ కెమరాలను విజిలెన్స్ అధికారులు పంరిశీలించారు. ఈ బంగారం బిస్కెట్‌ను పెంచలయ్య చోరీ చేసిట్లు నిర్ధారించారు.బంగారం బిస్కెట్ చోరీ కేసు కీలక మలుపు తిరిగింది. దొంగనం చేసి దొరికిపోయిన పెంచలయ్యను పోలీసులు అదుపలోకి తీసుకుని విచారణ చేశారు. ఆయన చెప్పిన విషయాలు విని పోలీసులే విస్తుపోయారు. తిరుపతికి చెందిన వీరిశెట్టి పుంచలయ్య అగ్రిగోస్ కంపెనీ ద్వారా కాంట్రాక్టు ఉద్యోగిగా రెండేళ్లుగా శ్రీవారి పరకామణిలో పనిచేస్తున్నాడు. ఈజీగా డబ్బులు సంపాదించాలని పరకామణిలో గోల్డ్ స్టోరేజ్ గదిలో ఉంచే బంగారు వస్తువులు అపహరించడం మొదలు పెట్టాడు. పెంచలయ్య వ్యవహారంపై అనుమానం రావడంతో టీటీడీ విజిలెన్స్ సిబ్బంది అతనిపై నిఘా పెట్టారు. జనవరి 11న మధ్యాహ్నం గెల్డ్ స్టోరేజీ గదిలో ఉన్న 100 గ్రాముల బిస్కెట్ దొంగిలించి ట్రాలీకి ఉన్న పైపులో దాచాడు. తనిఖీ సమయంలో భద్రతా సిబ్బంది గుర్తించారు. దీంతో పెంచలయ్య పారిపోయాడు.విచారణలో పెంచలయ్య నుంచి పోలీసులు 555 గ్రాముల బంగారు బిక్కెట్లు, 100 గ్రాముల ఆభరణాలు, 157 గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.46 లక్షలు ఉంటుందని అంచనా. రెండేళ్లలోనే ఈ చోరీలకు పాల్పడినట్లు నిర్ధారించారు. ఈజీగా ఎక్కువ డబ్బు సంపాదించాలని ఇలా చేశారని విచారణలో పెంచలయ్య అంగీకరించాడు.

## విశాఖ ఎయిర్‌పోర్టులో నూతన సేవలు...

అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా తీర్చిదిద్దుతున్న ఏపీ ప్రభుత్వం.. విశాఖపట్నం అభివృద్ధిపైనా దృష్టి సారించింది. విశాఖపట్నాన్ని ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దుతామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే చాలా సార్లు ప్రకటించారు. దేశానికి ఆర్థిక రాజధానిగా ముంబయి ఎలా మారిందో.. అదే తరహాలో ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖను మారుస్తామని చంద్రబాబు ఇటీవలే మరోసారి స్పష్టం చేశారు. ఆ దిశగానే విశాఖపట్నంలో గూగుల్, లులూ వంటి అంతర్జాతీయ సంస్థలను పెట్టుబడులు పెట్టేందుకు ఏపీ ప్రభుత్వం ఒప్పించింది. తాజాగా విశాఖపట్నం పారిశ్రామిక అభివృద్ధిలో కీలక అడుగు పడింది. విశాఖపట్నం నుంచి దుస్తులు, సముద్ర ఉత్పత్తులు, ఫార్మా ఉత్పత్తుల రవాణాకు త్వరలోనే మార్గం సుగమం కానుంది2019-20 ఆర్థిక సంవత్సరంలో విశాఖపట్నం విమానాశ్రయం నుంచి సుమారుగా 470 టన్నుల అంతర్జాతీయ కార్గో రవాణా జరిగినట్లు లెక్కలు చెప్తున్నాయి. అయితే ఆ తర్వాతి కాలంలో విశాఖపట్నం విమానాశ్రయం నుంచి అంతర్జాతీయ కార్గో సేవలు నిలిచిపోయాయి. వీటికి కూడా పలు కారణాలు ఉన్నాయి.


# డిప్యూటీ సీఎంగా లోకేష్....

సంక్రాంతి సంబరాల్లో ఏపీ ప్రజలు ఉండగా, కూటమిలో కొత్త నినాదం వినిపిస్తోంది. ప్రస్తుతం ఏపీ కేబినెట్ లో మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నారా లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలన్న నినాదం ఊపందుకుంది. ఈ డిమాండ్ చేసింది కూడా ఎవరో కాదు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోదాలో గల మహాసేన రాజేష్. ఇది తానొక్కడి నిర్ణయం కాదని, టీడీపీ క్యాడర్ అంతా కోరుకుంటున్నట్లు మహాసేన రాజేష్ చెప్పడం విశేషం.తెలుగుదేశం పార్టీలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోదాలో కొనసాగుతున్నారు మహాసేన రాజేష్. ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీలో చేరిన మహాసేన రాజేష్, పలుమార్లు వివాదాస్పద కామెంట్లు చేసి సైతం వార్తల్లో నిలిచారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నేరుగా మాజీ సీఎం జగన్ కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసి సంచలనం సృష్టించారు. అటువంటి మహాసేన రాజేష్ తెలుగుదేశం పార్టీలో ప్రస్తుతం కీలక పదవిలో ఉన్నారని చెప్పవచ్చు. తాజాగా మహాసేన రాజేష్ చేసిన కామెంట్స్ ఏపీలో హాట్ టాపిక్ గా నిలిచాయి. అది కూడా తాను చెప్పిన విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు పునరాలోచించాలని కూడా కోరారుమహాసేన రాజేష్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు యువగళం పాదయాత్ర నిర్వహించిన మంత్రి నారా లోకేష్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఉన్నత చదువులు చదివిన రాజకీయ నాయకుడిగా పేరుగాంచిన నారా లోకేష్ కు ప్రభుత్వంలో సరైన ప్రాధాన్యత లేదని మహాసేన రాజేష్ అభిప్రాయపడ్డారు. ఏపీ కేబినెట్ లో చోటు ఉన్నప్పటికీ డిప్యూటీ సీఎం అయ్యే అన్ని అర్హతలు నారా లోకేష్ కు ఉన్నాయన్నారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న నారా లోకేష్ పార్టీ కోసం ఎనలేని కృషి చేశారని, అందుకే 134 ఎమ్మెల్యే సీట్లు వచ్చాయంటూ రాజేష్ పేర్కొన్నారు.ఏదైనా సమావేశాలు జరిగిన సమయంలో నారా లోకేష్ ప్రాధాన్యత లేకుండా సభావేదికపై దూరంగా కూర్చోవడం తమను ఎంతో బాధిస్తుందని, డిప్యూటీ సీఎం హోదా ఇచ్చిన ఎడల తమ కోరిక నెరవేరినట్లుగా భావిస్తామంటూ కుండబద్దలు కొట్టారు మహాసేన రాజేష్. ఎవరో ఏదో అనుకుంటారని, ఏవో రాజకీయ సమీకరణాలు అంటూ నారా లోకేష్



కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వకపోవడం తగదని, ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు గుర్తించాలని రాజేష్ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా గల టీడీపీ క్యాడర్ మొత్తం లోకేష్ డిప్యూటీ సీఎం కావాలని ఆకాంక్షతో ఉన్నట్లు, తమ కోరిక నెరవేర్చాలని రాజేష్ డిమాండ్ చేశారు. ఇక ఈ డిమాండ్ కు కూటమి ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

# రాయలసీమలో ఫ్యాన్ గాలీ...



రాయలసీమలో మళ్లీ ఫ్యాన్ గాలి వీస్తుంది. కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో క్రమంగా వైసీపీ బలపడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒకటి కాదు.. రెండు కాదు అనేక నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి ఉంది. కూటమి సర్కార్ సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయకపోవడంతో పాటు సీమ ప్రాంతాన్ని పట్టించుకోవడం లేదన్న భావన ఆ ప్రాంత ప్రజల్లో బలపడుతున్నట్లు అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. దీనికి తోడు కూటమి నేతల మధ్య అనైక్యత కూడా వైసీపీ బలం పుంజుకోవడానికి కారణంగా చెబుతున్నారు. అభివృద్ధి విషయాన్ని పక్కన పెడితే వైసీపీకి, కూటమి ప్రభుత్వానికి పెద్దగా తేడా ఏమీ లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. అయితే వెల్ ఫేర్ స్కీమ్ అమలులో మాత్రం కూటమి సర్కార్ వెనుకంజలోనే ఉంది. . గత ఎన్నికల్లో కర్నూలు జిల్లాలో 14 సీట్లు ఉండగా కూటమి పార్టీలకు పన్నెండు స్థానాలు, వైసీపీకి కేవలం రెండు స్థానాలు మాత్రమే లభించాయి. అలాగే అనంతపురం జిల్లాలోని పధ్నాలుగు నియోజకవర్గాలకు గాను పధ్నాలుగు స్థానాల్లోనూ కూటమి పార్టీలు విజయం సాధించాయి. వైసీపీకి జీరో స్థానాలు దక్కాయి. కడప నియోజకవర్గంలో ఉన్న పది స్థానాల్లో కూటమికి ఏడు, వైసీపీకి మూడు స్థానాలు దక్కాయి. చిత్తూరు జిల్లాలో పధ్నాలుగు స్థానాలకు పన్నెండు నియోజకవర్గాల్లో కూటమి, రెండు స్థానాల్లో వైసీపీ విజయం సాధించింది. అయితే ఇప్పుడు కూటమి పార్టీల నేతల మధ్య ఈ జిల్లాల్లో ఎక్కడా సమన్వయం లేదు. ఒకరిపై ఒకరు పైచేయి సాధించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. రాయలసీమలోని యాభై రెండు నియోజకవర్గాల్లో ఏడు స్థానాలను మాత్రమే వైసీపీ దక్కించుకుంది.మిగిలనవన్నీ కూటమి గెలుచుకుంది. అనంతపురం, కర్నూలు జిల్లాలో కూటమి నేతల మధ్య విభేదాలు బాహాటంగానే కనపడుతుండటంతో క్యాడర్ లో అయోమయం నెలకొంది. మరొక వైపు మంత్రి వర్గంలో పదవులు లభించలేదని సీనియర్ నేతలు సయితం పెద్దగా పట్టించుకోవడం లేదు. అనేక నియోజకవర్గాల్లో కూటమి నేతలు నియోజకవర్గంపై పట్టు సాదించుకునేందుకు ఒకరిపై ఒకరు ఆధిపత్యం ప్రదర్శించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆదోని, మంత్రాలయం, నందికొట్కూరు, నంద్యాల, అనంతపురం, పుట్టపర్తి, కల్యాణదుర్గం, ప్రొద్దుటూరు వంటి నియోజకవర్గాల్లో కూటమి పార్టీ నేతలు ఒకరికొకరు దూషించుకుని,

తమ గ్రూపును కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో ఆయా నియోజకవర్గాల్లో కూటమి పార్టీలు బలహీనమయ్యాయన్న టాక్ బలంగా వినపడుతుంది. మరొకవైపు తాడిపత్రి నియోజకవర్గంలో జరుగుతున్న ఘటనలు కూడా సీమపై ప్రభావం చూపుతున్నాయి. ఒకరంటే ఒకరికి పొసగడం లేదు. అధినాయకత్వం కూడా కూటమి నేతల మధ్య రాజీ కుదర్చలేని పరిస్థితుల్లో ఉంది. ఇసుక పాలసీ, మద్యం పాలసీని ఎవరికి వారు సొమ్ము చేసుకునే ప్రయత్నంలో భాగంగా తమ అనుచరులకు కట్టబెట్టాలన్న ప్రయత్నంలో విభేదాలు తలెత్తుతున్నాయని తెలిసింది. ఈ నేపథ్యంలోనే కూటమి నేతలు ఇచ్చిన అవకాశాలే వైసీపీ తన విజయావకాశాలుగా మలచుకునే ఛాన్స్ కనపడుతుంది. మరొక వైపు ఈ నెల మూడో వారం నుంచి జగన్ రాష్ట్ర వ్యాప్త పర్యటనచేస్తుండటం కూడా వైసీపీకి రాయలసీమలో కొంత సానుకూల వాతావరణం ఏర్పడే అవకాశముందన్నది విశ్లేషకుల అంచనా. మరి కూటమి నేతలు ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను తెలుసుకుని సరిదిద్దుకోగలిగితే కొంత తేరుకునే అవకాశాలు లేకపోలేదు.

## కోడి మాంసానికి భలే..భలే

కోళ్లు కత్తులు దూస్తున్నాయి. కోట్లు చేతులు మారుతున్నాయి. సంక్రాంతి పండుగ వేళ పందెం కోడి.. తొడకొట్టి బరిలోకి దిగింది. ప్రత్యర్థితో హోరా హోరీగా పోరాడింది. మినీ స్టేడియాల రీతిలో ఏర్పాట్లు.. వేల మంది వీక్షకులు.. అరుపులు, కేకలు, పందెం రాయుళ్ల జోరు.. వ్యాఖ్యాతల హోరు.. గోదారి జిల్లాలలో సందడి ఇది. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పగలూ, రేయి అనే తేడా లేకుండా కోడిపందేలు భారీగా జరుగుతున్నాయి. వేల నుంచి లక్షల వరకూ కోడి పందేలు నిర్వహిస్తున్నారు. ఇక పందేల కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశారు. డబ్బులు చేతిలోనే ఉండాల్సిన పనిలేదు. ఇక్కడ కూడా డిజిటల్ ఇండియా వచ్చేసింది. యూపీఐ ద్వారా చెల్లింపులు చేస్తే వెంటనే నగదు ఇచ్చేలా ప్రైవేట్ బ్యాంకులు స్టాళ్లు కూడా ఏర్పాటు చేశాయంటే మీరు అర్థం చేసుకోవచ్చు.కోడి పందేలలో గెలిచి డబ్బులు గెలుచుకోవటం ఒకటైతే.. పందెం గెలిచిన కోడి యజమానికి ఇస్తున్న బహుమతులు మరొకటి. ఇలా పందెం గెలిచిన కోడి యజమానులకు ప్రత్యేక బహుమతులు అందిస్తున్నారు. కరపలో ఏకంగా మహీంద్రా థార్ కారు బహుమతిగా ప్రకటించారు. 60 కోడి పందేలలో ఎవరెక్కువ గెలిస్తే వారికి థార్ కారు బహుమతిగా ఇవ్వనున్నారు. హోండా యాక్టివాలు, రాయల్ ఎన్ ఫీల్డ్ బైకులు ఇలా అబ్బో లిస్టు పెద్దగానే ఉంది లెండి. అయితే కోడి పందేలు గెలిచినవారు, పందెం కోళ్ల యజమానుల సంగతి పక్కనబెడితే.. పందెంలో ఓడిపోయిన కోళ్లకు కూడా భారీగా డిమాండ్ ఉంది.కోడిపందేల్లో చనిపోయిన కోడిపుంజు మాంసాన్ని కోస



మాంసం అని పిలుస్తుంటారు. కృష్ణా, గోదావరి జిల్లాలలో ఈ కోస మాంసానికి ఇప్పుడు భారీగా డిమాండ్ ఉంది సంక్రాంతి పండుగ మూడురోజులలో ఒక్కసారైనా ఈ కోస మాంసం రుచి చూడాలనేది ఇక్కడి ప్రజల నమ్మకం. అందుకే కోస మాంసం కోసం భారీ డిమాండ్ ఉంది. కొంతమంది దూరంగా ఉన్న తమ బంధుమిత్రులకు, రాజకీయ నేతలకు కూడా ఈ కోస మాంసం పంపిస్తున్నారంటే దీనికి ఎంత డిమాండ్ ఉందనేదీ అర్థం చేసుకోవచ్చు. ఈ కోస మాంసాన్ని రూ.2000 నుంచి రూ.3000 పెట్టి మరీ కొంటున్నారు. కనుమ పండుగ రావటంతో ఈ రేటు మరింత పెరిగాయి. ఈ నేపథ్యంలో కొంతమంది ఇంట్లో పెంచిన కోడిపుంజులకు గాట్లు పెట్టి అమ్ముతున్నట్లు తెలిసింది. పెరటి కోడిపుంజులను తక్కువ రేటుకు కొనుగోలు చేసి.. బ్లేడ్లతో గాట్లు పెట్టి కాల్చి.. కోస మాంసంగా అమ్ముతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి

## మూడు ఇండస్ట్రియల్ సిటీలు

కేంద్రంలోనూ ఎన్డీఏ సర్కారు ఉండటంతో.. కీలక ప్రాజెక్టులు దక్కుతున్నాయి. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌లో మూడు ఇండస్ట్రియల్ సిటీలు ఏర్పాటు కానున్నాయి. దేశవ్యాప్తంగా 20 ఇండస్ట్రియల్ సిటీలను కేంద్రం ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మూడు ఏపీలోనే ఏర్పాటు కానుండటం విశేషం. తిరుపతి జిల్లాలో కృష్ణపట్నం ఇండస్ట్రియల్ సిటీ ( క్రిస్ సిటీ) ఏర్పాటుకానుంది. చెన్నై – బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో క్రిస్ సిటీ ఏర్పాటు కానుంది. అలాగే కర్నూలు జిల్లాలో ఓర్వకల్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటవుతోంది. హైదరాబాద్ – బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. మరొకటి కడప జిల్లా కొప్పర్తిలో ఏర్పాటు కానుంది. విశాఖపట్నం – చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా కొప్పర్తి ఇండస్ట్రియల్ సిటీ నిర్మాణం జరగనుంది.వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్రం గ్రీన్ ఫీల్డ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు ఏర్పాటు చేస్తోంది. అందులో భాగంగానే రూ.2,786 కోట్ల వ్యయంతో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ సిటీ, రూ.2,137 కోట్లతో కొప్పర్తి ఇండస్ట్రియల్ సిటీ ఏర్పాటు చేస్తున్నారు. కర్నూలు విమానాశ్రయానికి 12 కిలోమీటర్ల దూరంలో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ సిటీ నిర్మాణం చేపడుతున్నారు. ఇందులో నాన్ మెటాలిక్ మినరల్స్, ఆటోమొబైల్స్, సెమీ కండక్టర్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫార్మాస్యూటికల్స్ రంగాలకు చెందిన పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. అలాగే కడప జిల్లా కొప్పర్తి ఇండస్ట్రియల్ సిటీ 2596 ఎకరాలలో అభివృద్ధి చేయనున్నారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ సిటీ ద్వారా 54,500 మందికి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ సిటీ 45 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.మరోవైపు తిరుపతి జిల్లా క్రిస్ సిటీకి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవలే శంకుస్థాపన చేశారు. కృష్ణపట్నం పోర్టు, చెన్నై-బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌ల ఆధారంగా క్రిస్ సిటీ ఏర్పాటవుతోంది. 10 వేల ఎకరాల్లో మూడు దశల్లో క్రిస్ సిటీ నిర్మాణం జరగనుంది. క్రిస్ సిటీ ద్వారా రూ.37,500 కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, 4.67 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తొలి దశ పనులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. తొలిదశ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 2139.43 కోట్లు. క్రిస్ సిటీ ప్రాజెక్టును 2027 ఫిబ్రవరికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## ముక్కలైపోయిన ఇండియా కూటమి

ఇండియా కూటమి మూడునాళ్ల ముచ్చటే అని తేలిపోయింది. విభిన్న సిద్ధాంతాలు, అభిప్రాయాలు గల దాదాపు 24 పార్టీలు ఏకంకావడమే అరుదు. జెడి(యు) అధినేత నితీశ్ కుమార్ సూచనతో కేంద్రంలో బిజెపిని 2024 పార్లమెంటు ఎన్నికలలో ఓడించడమే లక్ష్యంగా కూటమి ఏర్పడింది. అనూహ్యంగా కాంగ్రెస్ కూటమిలో పెద్దన్నపాత్ర వహించాల్సి వచ్చింది. కూటమి కన్వీనర్‌గా నితీశ్ కుమార్‌ను ఎన్నుకోవాలన్న భావన అదిలోనే దెబ్బతింది. ఫైర్ బ్రాండ్‌గా పేరుపొందిన మమతా బెనర్జీ మొదటినుంచి ఇండియా కూటమిపట్ల పెద్దగా ఆసక్తి చూపలేదు. కాంగ్రెస్ పెత్తనం ఆమెకు అసలే ఇష్టం లేదు. ఇక కమ్యూనిస్టులు అంటే ఎప్పుడూ చుక్కెదురే.కూటమిలో లెఫ్ట్ పార్టీలతో సహ భాగస్వామిగా ఉండేందుకు విముఖత చూపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 'ఇండియా' కూటమికి చెందిన కీలక పార్టీలు కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆ?ప)కి మద్దతు ప్రకటించాయి. దీంతో కూటమికి నేతృత్వం వహిస్తున్న కాంగ్రె స్ ఏకాకిగా మారింది. తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌దీ పార్టీలు ఆప్‌కు మద్దతు ప్రకటించడమే కాకుండా ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్‌కు అండగా నిలవాలని నిర్ణయించాయి. ఢిల్లీలో ఆప్ పార్టీ బలంగా ఉందని శివసేన(యూబీటీ) ప్రకటించింది. ఈ పరిణామంతో అసలు ఇండియా కూటమి అస్తిత్వంలో ఉందా? లేదా? అన్న విషయం చర్చగా మారింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఈ కూటమి భేటీ ఒక్కటి కూడా జరగకపోవడం ఇక్కడ గమనార్హం. అయితే, ఢిల్లీలో కాంగ్రె?సకు ఆప్ ప్రత్యర్థి పార్టీయేనని, ఆ పార్టీతో తమకు ప్రాంతీయ స్థాయిలో అవగాహన లేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, కేరళలో వామపక్షాల విషయంలో కూడా ఇదే వైఖరి ప్రదర్శిస్తున్నట్టు తెలిపాయి. పార్లమెంటులో ఇండియా కూటమి సభ్యులంతా ఏకతాటిపై నడుస్తున్నారని ఈ వర్గాలు చెప్పాయి. ఇండియా కూటమి సభ్యులు సంఘటితంగా వ్యవహరించినందువల్లే వక్ఫ్ బిల్లు, జమిలి ఎన్నికల బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించాల్సి వచ్చిందని తెలిపాయి.ఇక బెంగాల్‌లో అసెంబ్లీ గానీ, పార్లమెంటు ఎన్నికలు గానీ ఏ ఎన్నికల్లో అయినా ఒంటరిపోరే తమ సిద్ధాంతంగా ఎంచుకున్నారు. కాంగ్రెస్‌కు 2 పార్లమెంటు స్థానాలు కూడా ఇచ్చేందుకు అంగీకరించలేదు. బెంగాల్‌లో 34 ఏళ్లు అధికారంలో ఉన్నా.. నానాటికీ దిగజారిపోయాయి వామపక్షాలు. బెంగాల్‌లో 48ఏళ్లుగా అధికారానికి దూరమై ఏ ఏటికాయేడు పతనమై.. ప్రస్తుతం నామమాత్రంగా మిగిలిన కాంగ్రెస్, కమ్యూనిస్ట్ లతో కలిసినా కనీసం ఏ ఎన్నికలలోనూ విజయాన్ని అందుకోలేకపోయారు. పార్లమెంటు ఎన్నికల నాటికి కూటమిలో కీలక పార్టీలు బిజెపికి దీటుగా ఒకే ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలన్న లక్ష్యం మసక బారిపోయింది. ఆమ్‌ఆద్మీ పార్టీ కేజ్రీవాల్ పరిస్థితి మరోలా ఉంది. ఇష్టం లేకుండానే కూటమిలో చేరినట్లు కన్పించారు. లోక్‌సభ ఎన్నికల నాటికి ఢిల్లీలో పొత్తు.. పంజాబ్‌లో లేదు అన్నట్లు వ్యవహరించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ తీరు మరోలా ఉంది. కాంగ్రెస్‌తో ఉన్నట్లే ఉన్నా.. ఎప్పటికప్పుడు ఆ పార్టీకి చెక్ పెట్టే ధోరణిలోనే వ్యవహరించారు.మధ్యప్రదేశ్‌లో కనీసం స్థానాల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ సహకరించకపోవడంతో పూర్తిగా దూరమయ్యారు. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర ఓటమితో ఆ పార్టీపై ప్రతిపక్షాలలో ముఖ్యంగా కూటమి పార్టీలలో పూర్తిగా నమ్మకంపోయింది. కాంగ్రెస్‌కు దాదాపు అన్ని పార్టీలు దూరమయ్యాయి. జమ్మూకశ్మీర్‌లో కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్ కలిసినా, మహబూబా ముఫ్తీ ఒంటరి పోరుకు సిద్ధమయ్యారు. వయో భారం, అనారోగ్యం కారణంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్ అంత చురుగ్గా రాజకీయాల్లో పాల్గొనడం లేదు. ఎన్‌సిపిను అజిత్ పవార్‌వర్గం చీల్చిన తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత శరద్ పవార్ ఇంటికే పరిమితమయ్యారు. తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో ఇండియా కూటమి పూర్తిగా రద్దయి పోయినట్లయింది. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ రెండు టర్మ్‌లుగా అధికారంలో ఉంటోందిపదేళ్లుగా కాంగ్రెస్ ఒక అసెంబ్లీ స్థానం కూడా గెలవలేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బిజెపి, ఆమ్‌ఆద్మీ పార్టీకి డైరెక్ట్ ఫైట్‌గా కన్పిస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమైంది. ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రాకుండా చూడాలంటే.. ఆమ్‌ఆద్మీ పార్టీకి గంపగుత్తగా మద్దతు ఇవ్వాలని ఇండియా కూటమిలో కీలక పార్టీలు నిర్వహించాయి. దీంతో సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, ఆర్‌జెడి, శివసేన ఉద్ధవ్ పార్టీ ఆమ్‌ఆద్మీ పార్టీకే మద్దతుగా నిలిచాయి. దీంతో కాంగ్రెస్ ఏకాకి అయింది. ఆ పార్టీకి ఆఖరుకు నేషనల్ కాన్ఫరెన్స్ కూడా దూరమైంది. ఢిల్లీలో బీఎస్పీ, ఎంఐఎం సహా మరికొన్ని చిన్నపార్టీలు కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుండడంతో కీలకమైన ఓటు బ్యాంకు చీలే అవకాశం ఉందని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. ముస్లిం ప్రభావిత నియోజకవర్గాలపై ఎంఐఎం దృష్టి పెట్టింది. ఇక, 70 నియోజకవర్గాల్లోనూ తమ అభ్యర్థులను బరిలో నిలిపేందుకు బీఎస్పీ ప్రయత్నిస్తోంది. అంతేకాదు.. ఓటర్లను ఆకర్షించేందుకు ఆయా పార్టీల ముఖ్య నాయకులు రంగంలోకి దిగుతున్నారు. అదేవిధంగా భారతీయ లిబరల్ పార్టీ(బీఎల్పీ) కూడా 70 స్థానాల్లోనూ తన అభ్యర్థులను బరిలోకి దింపింది. ఆయా పార్టీలు స్థానిక, సామాజిక వర్గ సమస్యలతోపాటు అవినీతి, లంచాలు వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్తున్నాయి.ఇండియా కూటమి అన్నది కేవలం పార్లమెంటు ఎన్నికల కోసం ఏర్పడిందని ఆయన ప్రకటించారు కూడా. దీంతో ఇండియా కూటమి ముక్కచెక్కలైనట్లు స్పష్టమైంది. కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం కలే? భవిష్యత్‌లో. ప్రతిపక్షాల ఐక్యత అసాధ్యమే అని తేలిపోయింది.

## నేరేడు పండు ప్రయోజనాల్లో మెండు..

# తెలిస్తే వదిలిపెట్టరు!

### మధుమేహులకు మేలు చేసే పండు ఇది

### ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సీ లభ్యం

### జీర్ణప్రక్రియ, గుండె పనితీరును పెంచుతుంది



వర్షాకాలంలో విరివిగా, చౌకగా లభించే పండ్లలో నేరేడు పండు ఒకటి. దీన్నే జామూన్ అని కూడా అంటారు. నల్లగా, నిగనిగలాడుతూ కనిపించే ఇవి రుచిలో అద్భుతంగా ఉంటాయి. రుచిలోనే కాదు పోషకాలు కూడా మెండుగా ఉంటాయి. ఏటా కనీసం ఓ రెండు నేరేడు పండ్లు అయినా తినాలని, దీనివల్ల కాలేయ శుద్ధి జరుగుతుందని పెద్దలు కూడా చెబుతుంటారు. అసలు నేరేడు పండ్లలో ప్రయోజనాలు గురించి తెలిస్తే వాటిని తినకుండా ఉండలేరు. ఈ పండ్లలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ. కనుక మధుమేహులతోపాటు అందరూ హ్యాపీగా తినేయవచ్చు. ఇవి మధురంగానే ఉన్నప్పటికీ రక్తంలోకి చక్కెరలు వెంటనే విడుదల కావు. నిదానంగా విడుదల అవ్వడం వల్ల బ్లడ్ షుగర్ పెరగదు.

జామూన్ లో ఉండే జాంబోలిన్, ఎల్లాజిక్ యాసిడ్ ఇన్సులిన్ సెన్సిటివీని పెంచి బ్లడ్ షుగర్ ను నియంత్రిస్తాయి. టైప్ 1తోపాటు, టైప్2 డయాబెటిస్ కంట్రోల్ చేయడానికి ఇది మంచి పండు. జామూన్ లో యాంటీ ఆక్సిడెంట్లు అయిన యాంథోసియానిన్స్ ఉంటాయి. ఫ్రీరాడికల్స్ ను తొలగించడంలో ఇది సాయపడుతుంది. ఆక్సిడేటివ్ స్ట్రెస్, ఇన్ ఫ్లమ్మేషన్ ను తగ్గిస్తుంది.

జామూన్ పాంక్రియాస్ ను స్టిమ్యులేట్ చేసి మరింత ఇన్సులిన్ ను ఉత్పత్తి చేస్తుందని కొన్ని అధ్యయనాలు వెల్లడించాయి.

బ్లడ్ షుగర్ నియంత్రణకు ఇన్సులిన్ కీలకంగా పనిచేస్తుంది.

జామూన్ లోని బయో యాక్టివ్ కాంపౌండ్లు.. మధుమేహం కారణంగా తలెత్తే డయాబెటిక్ నెఫ్రోపతీ, డయాబెటిక్ రెటీనోపతి, న్యూరోపతి సమస్యల నియంత్రణకు సాయపడతాయి.

నేరేడు పండ్లలో జీర్ణప్రక్రియ సామర్థ్యాలను పెంచే గుణాలు ఉన్నాయి. కనుక జీర్ణ సంబంధ సమస్యలు ఉన్న వారు దీన్ని తినాలి.

వ్యాధి నిరోధక శక్తిని పెంచడంలోనూ జామూన్ సాయపడుతుంది. ఎందుకుంటే ఇందులో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సీ కూడా లభిస్తుంది. దీన్ని రోజూ తినడం వల్ల వ్యాధులు, ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది.

జామూన్ లో కేలరీలు చాలా తక్కువ. కనుక బరువు పెరగరు. పైగా బరువు తగ్గించుకోవాలని అనుకునేవారికి ఇదొక ఆప్షన్.

యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో కెమికల్స్ ఉండడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గించి, గుండెకు మేలు చేస్తుంది.

## గుండెపోటుకు ముఖ్య కారణం ఇదేనట..! తాజా అధ్యయనంలో వెల్లడి

### ఢిల్లీలోని జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం రీసెర్చ్

### 930 మంది హృద్రోగ బాధితులను పరిశీలించి రిపోర్ట్

### అందులో 92 శాతం మంది ఒత్తిడితో బాధపడుతున్నట్లు వెల్లడి



గుండెపోటు మరణాలతో పాటు హృద్రోగ సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రులలో చేరే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతోంది. చిన్నాపెద్దా తేడా లేకుండా గుండెపోటుతో హఠాత్తుగా కుప్పకూలిపోతున్న సంఘటనలు పెరుగుతున్నాయి. దీనిపై ఢిల్లీలోని జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం చేసిన పరిశోధనలో గుండెపోటుకు ప్రధాన కారణం ఒత్తిడేనని తేలింది. తాజాగా జరిగిన ఈ పరిశోధనా ఫలితాలను ఇండియన్ హార్ట్ జర్నల్ ప్రచురించింది. హృద్రోగ సమస్యలతో ఆసుపత్రిలో చేరిన రోగులపై జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం అధ్యయనం చేసింది. తీవ్రమైన, స్వల్ప గుండెపోటుతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరిన 903 మంది రోగుల ఆరోగ్య పరిస్థితిని నెల రోజుల పాటు శాస్త్రీయ పద్ధతిలో వైద్యులు పరిశీలించారు. రోగులలో మొత్తం 92 శాతం మంది ఒత్తిడితో బాధపడుతున్నట్లు తేలిందని చెప్పారు. వారిలో కొంతమంది అధిక ఒత్తిడితో మరికొందరు స్వల్ప స్థాయి ఒత్తిడితో బాధపడుతున్నారని తేల్చారు. మరీ ముఖ్యంగా ఒత్తిడితో బాధపడుతున్న వారిలో యువతే ఎక్కువగా ఉందని వివరించారు.

మారుతున్న జీవనశైలి వల్ల వ్యక్తిగతంగా, వృత్తిపరంగా చాలామంది ఒత్తిడితో బాధపడుతున్నారని, ఈ ఒత్తిడి గుండెపోటుకు దారితీస్తోందని ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన డాక్టర్ మోహిత్ గుప్తా వెల్లడించారు. గుండె పనితీరుపై ఒత్తిడి తీవ్ర ప్రభావం చూపిస్తోందని ఆయన వివరించారు. ఆసుపత్రిలో చేరిన రోగులలో ఎక్కువ మంది అక్యూట్ మయోకార్డియల్ ఇన్ఫారెక్షన్ (తీవ్రమైన గుండెపోటు)కు గురైనట్లు చెప్పారు. ఇందులో 53 శాతం సివియర్ హార్ట్ ఎటాక్‌కు గురికాగా, 38 శాతం ఓ మోస్తరు గుండెపోటుకు గురైనట్లు పేర్కొంది. ఒత్తిడికి తద్వారా హృద్రోగ సమస్యలు పెరగడానికి ధూమపానం, మద్యపానం, వ్యాయామం లేకపోవడం, బీపీ, ఇన్సులిన్ తగ్గడం తదితర కారణమని ప్రొఫెసర్ డాక్టర్ మోహిత్ గుప్తా వివరించారు.

## ఈ సంకేతాలు ఉంటే.. మీరు ఆరోగ్యంగా ఉన్నట్టే

### ఉదయం నిద్ర లేవగానే ఉల్లాసంగా అనిపించాలి

### భారంగా, బద్ధకంగా, అలసటగా ఉండకూడదు

### కురులు, కంటి సమస్యలు కనిపించకూడదు

### నెలవారీ రుతుక్రమం సరైన సమయానికి రావాలి



నిజంగా మనం ఆరోగ్యంగా ఉన్నామా? లేదా? ఎవరికి వారే దీన్ని తెలుసుకోవచ్చు. మనం ఎంత ఆరోగ్యవంతులమో మన శరీరమే చెబుతుంటుంది. ఆ సంకేతాలను పట్టుకుంటే చాలు సులభంగా అర్థం చేసుకోవచ్చు. ఈ సంకేతాల ఆధారంగా అవసరమైతే జీవనశైలి, ఆహారంలో మార్పులు చేసుకోవచ్చు. చక్కని ఆరోగ్యానికి మంచి నిద్ర ఎంతో అవసరం. మంచి నిద్ర అంటే.. ఉదయం లేచిన తర్వాత నీరసంగా, అలసటగా, బద్ధకంగా, అశక్తంగా అనిపించకూడదు. ఉదయం నిద్ర లేచిన తర్వాత ఉల్లాసంగా, ఎంతో హాయిగా ఉండాలి. అలా అనిపిస్తే నిద్ర సైకిల్ మెరుగ్గా ఉన్నట్టు అర్థం. తగినంత సమయం నిద్ర పోతున్నారని అర్థం. ఉదయం లేచిన తర్వాత ఉల్లాసంగా లేకపోతే, తగినంత సమయం నిద్ర పోతున్నదీ, లేనిదీ గమనించుకోవాలి. తగినంత సమయం నిద్రించినా కానీ, అసలటగా, మగతగా అనిపిస్తుంటే శారీరక శ్రమ, పోషకాహారం లోపించినట్టు అర్థం చేసుకోవచ్చు.

శిరోజాల సమస్యలు నేటి తరంలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. అవి జన్యు సంబంధితం అని అనుకుంటుంటారు. కాలుష్యం అని భావిస్తుంటారు. పోషకాహారం లోపించినా, ఒత్తిడి ఎక్కువైనా శిరోజాలు రాలిపోతాయని గుర్తు పెట్టుకోవాలి. మీ శిరోజాలు ఆరోగ్యంగా ఉండి, జుట్టు రాలే సమస్య లేకపోతే ఆరోగ్యంగా ఉన్నట్టే. శరీరం నుంచి వ్యర్థాలు మూత్రం ద్వారా బయటకు పోతాయి. మూత్రం రంగు స్పష్టంగా ఉంటే శరీరంలో నీటి పరిమాణం తగినంత ఉన్నట్టుగా అర్థం చేసుకోవాలి. డీటాక్సిఫికేషన్ ప్రక్రియ సజావుగా సాగుతుందని అర్థం. మూత్రం లేత పసుపు లేదా పారదర్శక రంగు కాకుండా మరీ ముదురు పసుపు, ఇతర రంగుల్లో వస్తుంటే అనారోగ్య సమస్యలకు సూచికగా భావించొచ్చు.

రోజువారీ మల విసర్జన సాఫీగా సాగిపోవాలి. ఈ కార్యక్రమం కోసం కష్టపడకూడదు. దానంతట అదే సంకేతం వచ్చి, విసర్జనకు వెళ్లేట్టు ఉండాలి. ఏరోజుకారోజు పెద్ద పేగు నుంచి మలం మలాశయంలోకి వచ్చి విసర్జితం అవుతుంటే.. జీర్ణ వ్యవస్థ క్రియలు సాఫీగా సాగిపోతాయి. లేదంటే పొట్ట ఉబ్బరం, గ్యాస్ తదితర సమస్యలు వేధిస్తాయి.

రోజువారీ కార్యకలాపాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకుంటూ.. వ్యాయామం కూడా చేసుకుంటూ ఉంటే, ఆ సమయంలో నొప్పులు, ఇతర ఇబ్బందులు లేకపోతే ఆరోగ్యంగా ఉన్నట్టు భావించొచ్చు. నోటి ఆరోగ్యం కూడా మొత్తం ఆరోగ్యంలో భాగం. నోటికి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉండకూడదు. రోజులో రెండు సార్లు బ్రష్ చేసి, గార్గిలింగ్ చేసే వారికి ఈ సమస్యలు రావు. మహిళల్లో రుతుసరి (రుతు చక్రం) నెలవారీ క్రమం తప్పకుండా ఒకే సమయానికి వస్తుంటే వారు ఆరోగ్యంగా ఉన్నట్టుగానే భావించొచ్చు. రోజువారీ ప్రాణాయామం లేదా యోగా లేదా వాకింగ్ లేదా ఇతర వ్యాయామాలు చేసే క్రమం తప్పని అలవాటు ఉన్నవారు కూడా ఆరోగ్యంవంతులుగానే భావించొచ్చు. కళ్లు పొడిబారిపోవడం, కళ్లు ఎర్రబడడం, లేదా కంటి దురదలు వంటి సమస్యలు లేకపోతే కంటి ఆరోగ్యం సరిగ్గానే ఉన్నట్టు భావించాలి.

ఒక వయసు అంటే 40 ఏళ్లు దాటిన వారిలో మోకాలు, ఇతర కీళ్ల సమస్యలు కనిపించొచ్చు. కానీ, సమతులాహారం తీసుకుంటే, శారీరక, కండరాలు బలోపేతం అయ్యే వ్యాయామాలు చేస్తే ఇవి ఉండవు.

CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
గురువారం | తెలంగాణ
16 జనవరి 2025
cknews@gmail.com

Follow: @cknews

ఈ లుక్‌లో కృతి శెట్టి ఫ్యాషన్ ఐకాన్



# తెలుగమ్మాయి సూపర్ లుక్స్

తెలుగమ్మాయి, హీరోయిన్ రమ్య పసుపులేటి.. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో సందడి చేస్తున్నారు. గ్లామర్ గేట్లు ఎత్తేసిన ముద్దుగుమ్మ.. అదిరిపోయేలా స్కిన్ షో చేస్తున్నారని చెప్పాలి. ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ షేర్ చేసే ఆమె.. రోజురోజుకు తన ఫాలోవర్స్ పెంచుకుంటున్నారు. మోడ్రన్ డ్రెస్సుల్లో రమ్య అందాల ఆరబోత మామూలుగా ఉండదు. చూస్తే.. అలా చూసుకుంటూ ఉండిపోవాల్సిందే. అంతలా తన గ్లామర్ తో మైమరపిస్తున్నారు అమ్మడు. వరుస ఫోటో షూట్స్ తో కుర్రకారును తెగ ఆకట్టుకుంటున్నారు. అలా లేటెస్ట్ గా కొత్త పిక్స్ షేర్ చేయగా.. అవి సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి.



సింపుల్ మేకప్ తో ఉన్న రమ్య.. మూడు సెల్ఫీలు పోస్ట్ చేశారు. ఒక్కో పిక్ వేరే లెవెల్. ఆ చూపుకే ఫ్లాట్ అయ్యామని నెటిజన్లు చెబుతున్నారు. అట్రాక్ట్ అయిపోతున్నామని అంటున్నారు. పిక్స్ సెగలు రేపేలా ఉన్నాయని కామెంట్లు పెడుతున్నారు. లైకులు కొడుతూ.. అందాన్ని పొగుడుతూ రమ్యను ఆకాశానికెత్తేస్తున్నారు. కామెంట్ సెక్షన్ నింపేస్తున్నారు. అయితే బాలనటిగా ఇండస్ట్రీలోకి వచ్చిన రమ్య పసుపులేటి.. అనేక యాడ్స్ లో కనిపించారు. పంచాక్షరి, మహేష్ బాబు స్పైడర్ సినిమాల్లో యాక్ట్ చేశారు. ఆ తర్వాత యాక్టింగ్ ఆపేసిన ఆమె.. ఎడ్యుకేషన్ పై ఫోకస్ పెట్టారు. అనంతరం మళ్లీ సినిమాల్లోకి వచ్చారు. హుషారు సినిమాతో హీరోయిన్ గా మారారు.డెబ్యూ మూవీతో హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఆ తర్వాత ఆమెకు వరుస అవకాశాలు వచ్చాయి. ఫస్ట్ ర్యాంక్ రాజులో కనిపించిన రమ్య.. మోస్తరు హిట్ అందుకున్నారు. మైల్స్ ఆఫ్ లవ్ లో యాక్ట్ చేసిన అమ్మడు.. శ్రీకాంత్ లీడ్ రోల్ చేసిన చదరంగం వెబ్ సిరీస్ తో పాటు వివిధ సిరీస్ ల్లో మెప్పించారు.

రీసెంట్ గా రావు రమేష్, ఇంద్రజ జంటగా తెరకెక్కిన మారుతీ నగర్ సుబ్రమణ్యంలో నటించే ఛాన్స్ అందుకున్నారు రమ్య. అమాయకంతో పాటు కొంత తింగరితనం ఉండే రోల్ లో మెప్పించారు. ఇప్పుడు విశ్వంభరలో చిరు చెల్లెలుగా కనిపించనున్నారు. సినిమాలో మంచి స్కోప్ ఉన్న రోల్ దక్కించుకున్న ఆమె.. మూవీలో ఎలా మెప్పిస్తారో వేచి చూడాలి.

యోగితా బిహానీ కలర్ పాలెట్ మంత్రముగ్దుల ను చేస్తుంది



# శ్రీదేవి చిన్న కూతురు బికినీ దుమారం



అతిలోక సుందరి శ్రీదేవి కుమార్తెల హవా ఆ లెవల్లో ఉంది. జాన్వీ కపూర్ ఇప్పటికే కథానాయికగా చెప్పుకోదగ్గ స్థాయికి ఎదిగేసింది. ఇంకా పెద్ద స్టార్ గా ఎదగాలనుకుంటోంది. మరోవైపు శ్రీదేవి రెండో కుమర్తె ఖుషీ కపూర్ తన అదృష్టాన్ని పరీక్షించుకునే పనిలో ఉంది. వరుసగా రెండు సినిమాల్లో నటిస్తోంది ఈ బ్యూటీ.అక్కా చెల్లెళ్ల గ్లామర్ ట్రీట్ గురించి బోయ్స్‌లో ఎక్కువగా చర్చ సాగుతోంది. దీనికి కారణం సోషల్ మీడియాల్లో ఈ భామలు షేర్ చేస్తున్న వరుస ఫోటోషూట్లు. బికినీలు, స్విమ్ సూట్ లు.. టాప్ లెస్ ఫోజులతో కపూర్ గాళ్స్ దుమ్ము లేపుతున్నారు. ముఖ్యంగా అక్క జాన్విని మించి ఖుషీ కపూర్ ఇటీవల చెలరేగిపోతోంది. తాజాగా ఖుషీ తన స్నేహితులతో కలిసి బీచ్ వెకేషన్ ని ఎంజాయ్ చేస్తున్న ఫోటోలు వీడియోలు ఇంటర్నెట్ లోకి వచ్చాయి. ఈ ఫోటోగ్రాఫ్స్ లో ఖుషీ ఆరెంజ్ కలర్ బికినీలో టూ హాలిగా కనిపిస్తోంది. మరోవైపు స్నేహితులతో చిల్ చేయడంలోను ఖుషీ ఎక్కడా తగ్గడం లేదు. ప్రస్తుతం ఈ స్నేహితుల గుంపు రచ్చకు సంబంధించిన ఫోటోలతో పాటు ఖుషి స్పెషల్ బికినీ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. సంధ్యా సమయాన ఖుషీ ఆరెంజ్ బికినీలో సముద్ర స్నానాలకు రెడీ అవుతోంది. అదే సమయంలో అందమైన నవ్వుతో కవ్విస్తోంది.ఖుషీ కపూర్ ది ఆర్చీస్ సిరీస్ తర్వాత పెద్ద తెర ఆరంగేట్రానికి రెడీ అవుతోంది. అమీర్ ఖాన్ కుమారుడితో ఓ సినిమా, సైఫ్ ఖాన్ కుమారుడితో ఓ సినిమా చేస్తోంది. కానీ ఈ చిత్రాలు ఇంకా విడుదలకు రావాల్సి ఉంది. నందమూరి నటవారసుడు మోక్షజ్ఞ సరసనా ఖుషి నటించే వీలుందని కథనాలొచ్చాయి. కానీ దీనికి అధికారిక సమాచారం లేదు. ఖుషీ కెరీర్ ని షేపప్ చేసేందుకు బోనీకపూర్, జాన్వీ కపూర్ తమవంతు సహాయసహకారాలు అందిస్తున్నారు.